విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





అనకాపల్లి | సంపుటి: 3 | సంచిక: 318 | మంగళవారం 22-04-2025 | ఎడిటర్ : చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 8 | వెల : 3.00


# అమిత్ షా తో చంద్రబాబు భేటీ



**న్యూ ఢిల్లీ :** ముఖ్యమంత్రి చంద్రబాబు యూరప్ నుంచి తిరుగు ప్రయాణంలో ఢిల్లీ కి చేరకోనున్నారు. నేడు మంగళవారం ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తో పాటు, జలవనరుల శాఖ మంత్రి, న్యాయ శాఖ మంత్రితో సీఎం భేటీ అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టు పై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. మే 2 వ తేదీన ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనకు రానున్నందున, సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన కీలకం కానుంది. అయితే, అమిత్ షా తో భేటీ వేళ రాజకీయ చర్యలు కీలకంగా మారనున్నాయి. సాయి రెడ్డి స్థానంలో కేంద్రంలో మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతోంది. దీనికి ముందే ఏపీ నుంచి రాజ్యసభ కు వైసీపీ మాజీ నేత సాయి రెడ్డి స్థానంలో బీజేపీ ఈ సీటు తీసుకోవాలని నిర్ణయించింది. తమ పార్టీ అభ్యర్థి గురించి చంద్రబాబుకు షా స్పష్టత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. రాజ్యసభకు సాయి రెడ్డి స్థానంలో తమిళనాడు బీజేపీ నేత అన్నామలైకు అవకాశం ఇస్తారని ఢిల్లీ బీజేపీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. అన్నామలై ను ఏపీ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసి కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఇప్పుడు చంద్రబాబు పర్యటన వేళ ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థి తో పాటుగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఎవరికి ఇవ్వాలని అంశం పైన చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కొత్తగా కేబినెట్ లోకి ఏపీ నుంచి టీడీపీకి చెందిన ఇద్దరు.. బీజేపీ నుంచి ఒకరు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. కాగా, జనసేనకు కేంద్ర మంత్రివర్గంలో అవకాశం దక్కలేదు. ఇప్పుడు విస్తరణ సమయంలో జనసేన నుంచి ఎవరికైనా అవకాశం ఇస్తారా.. లేక, టీడీపీకే మరో సీటు ఛాన్స్ దక్కుతుందా అనేది కీలకం గా మారుతోంది. అయితే, రాజ్యసభకు అన్నామలై ఖాయమైతే ఆయనకే మంత్రి పదవి ఇస్తారని మరో ప్రచారం సాగుతోంది. వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. ఈ క్రమంలో ఏపీ కేంద్రంగా చంద్రబాబు తో చర్చల వేళ బీజేపీ నాయకత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# జగన్ రాజకీయ చదరంగం ఇక యలహంక నుంచా

**బెంగుళూరు :** జగన్ ఇప్పటివరకు తాడేపల్లి కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ నేతలతో సమావేశాలైన, మీడియాతో ముచ్చటైనా తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాలయం లోనే జరిగేవి. వైసీపీ అధినేత జగన్ తన రాజకీయ క్షేత్రాన్ని మార్చుతున్నారా? అనే చర్చ ఇప్పుడు వినిపిస్తోంది. ఇప్పటివరకు తాడేపల్లి కేంద్రంగా రాజకీయాలు చేసిన జగన్ ఇప్పుడు బెంగళూరు యలహంక లోని తన



నివాసం నుంచి రాజకీయ దిశానిర్దేశం చేసేందుకు సిద్ధమవుతున్నారు అనేది వైసీపీ వర్గాల సమాచారం. ఈ మేరకు ఇక నుంచి బెంగళూరు లోనూ పార్టీ నేతలతో జగన్ భేటీలు జరుగుతాయని చెబుతున్నారు. జగన్ రాజకీయాల్లోకి రాక ముందే యలహంకలో పెద్ద ప్యాలెస్ ఉన్నా, దాన్ని ఎప్పుడూ రాజకీయ కేంద్రంగా ఉపయోగించలేదు. కానీ, ఇటీవల అక్కడ కూడా పార్టీ నేతలతో భేటీ అవుతుండటం చర్చానీయాంశ మవుతోంది. జగన్ ఇప్పటి వరకు తాడేపల్లి కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ నేతలతో సమావేశాలైన, మీడియాతో ముచ్చటైనా తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాలయం లోనే జరిగేవి. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్ లోని లోటస్ పాండ్ కేంద్రంగా ఈ సమావేశాలు నిర్వహించేవారు. అంతే కాని ఎప్పుడూ బెంగళూరు లోని యలహంకలో పార్టీ నేతలతో ఆయన సమావేశం అవ్వలేదు. అంతే కాకుండా అక్కడి నుంచి రాజకీయపరమైన ప్రకటనలు ఎప్పుడు చేయలేదు. యలహంక నివాసాన్ని పూర్తిగా తన వ్యక్తిగత, వ్యాపార, కుటుంబ అవసరాలకు మాత్రమే ఉపయోగించేవారు. కానీ, తాజాగా కొందరు పార్టీ నేతలను యలహంక పిలిపించుకుని మాట్లాడటమే ఇప్పుడు చర్చనీయాంశ మవుతోంది. 2019-24 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ తన సమయాన్ని పూర్తిగా తాడేపల్లిలోనే గడిపేవారు. సాయంత్రం 6 తర్వాత రాజకీయ, ప్రభుత్వ పరమైన విధులకు దూరంగా ఉండేవారు. మిగిలిన సమయం మొత్తం కుటుంబ సభ్యులతో గడపటానికే ఇష్టపడేవారు. ఈ విషయాన్ని అప్పట్లో జగనే స్వయంగా వెల్లడించారు. ఇక ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ఎక్కువగా బెంగళూరులో గడుపుతున్నారు. నెలలో ఒకటి, రెండు సార్లు మాత్రమే తాడేపల్లి వస్తూ పార్టీ కేడర్ కు దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే తాను ఎక్కువగా బెంగళూరులో ఉండటం, తనను కలవాలనుకుంటున్న పార్టీ నేతలకు అందుబాటులో ఉండలేకపోవడం పై కేడర్ నుంచి భిన్నస్వరాలు వినిపిస్తుండటంతో జగన్ తొలిసారిగా తన పొలిటికల్ యాక్టవిటీస్ కి యలహంక డోర్లు తెరిచారని చెబుతున్నారు. నెల్లూరు జిల్లా కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులను బెంగళూరు పిలిపించి మాజీ సీఎం జగన్ మాట్లాడారు. బెంగళూరులో పార్టీ నేతలను కలవడం ఇదే తొలిసారి. దీంతో రానున్న రోజుల్లో బెంగళూరు, తాడేపల్లి ఎక్కడున్నా నేతలకు అందుబాటులో ఉంటానని జగన్ సంకేతాలిచ్చారని అంటున్నారు. దీంతో తమ అధినేతతో ఎప్పుడైనా కలిసే అవకాశం దక్కిందని వైసీపీ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు.

# ఏపీ మద్యం కుంభకోణం రాజ్ కసిరెడ్డి అరెస్ట్

**అమరావతి పెన్సట్ట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో తాజాగా అత్యంత కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి ని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఎయిర్పోర్ట్ దగ్గర కాపు కాసిన సిట్ పోలీసులు రాజ్ కసిరెడ్డి ని అదుపు లోకి తీసుకున్నారు. ఇప్పటివరకు ఆయన మూడుసార్లు సిట్ నోటీసులు ఇచ్చినప్పటికీ విచారణకు హాజరు కాలేదు. ఈ క్రమంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేయడం ప్రస్తుతం ఏపీలో చర్చనీయాంశంగా మారింది. రాజ్ కసిరెడ్డి ని అరెస్ట్ చేసిన సిట్ పోలీసులు రేపు విచారణకు వస్తానంటూ రాజు కసిరెడ్డి సోమవారం మధ్యాహ్నం ఆడియో విడుదల చేశారు. అయినప్పటికీ పోలీసులు ఆయనను అదుపు లోకి తీసుకోవడం గమనార్హం. ఏపీ సిట్ పోలీసులు రాజ్ కసిరెడ్డి ని హైదరాబాద్లోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో అదుపు లోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి ఆయన నేరుగా హైదరాబాద్ కు రాగా పోలీసులు పక్కా సమాచారంతో ఆయనను అరెస్టు చేశారు. పోలీసులు రాజ్ కసిరెడ్డి ని నేడు రాత్రి విజయవాడకు తీసుకువస్తారు. ఇక రాజ్ కసిరెడ్డి కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అతని బెయిల్ పిటిషన్ పైన విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో సిట్ విచారణకు తాను హాజరవుతానని ఒక ఆడియో విడుదల చేశారు రాజ్ కసిరెడ్డి. ఆయన ఆడియో విడుదల చేసిన కొద్ది సేపటికే ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణంలో నేడు మంగళవారం ఆయన విచారణకు వస్తాడో రాడో అన్న అనుమానంతో అదుపు లోకి తీసుకున్నట్టుగా సిట్ అధికారులు చెబుతున్నారు. తరువాతి బాగం 2 పేజీలో ...



# జగన్ రాజ గురువుకు భారీ షాక్



**విశాఖపట్నం పెన్ సత్తా ఏప్రిల్ 21:** వైసీపీ జగన్ మోహన రెడ్డి అధికారంలో ఉన్నపుడు ఆయన హవా ఒక్క రేంజిలో ఉండేది. ఆయన ఏకంగా నాటి సీఎం వైఎస్ జగన్ కి ఆధ్యాత్మిక గురువుగా వాసికెక్కారు. ఆయనే విశాఖ శ్రీ శారదా పీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర మహా స్వామి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఆయన హవా ఒక్క రేంజిలో ఉండేది. ఆయన ఏకంగా నాటి సీఎం వైఎస్ జగన్ కి ఆధ్యాత్మిక గురువుగా వాసికెక్కారు. ఆయన అంటే జగన్ కి ఎంతో గురి. అంతే కాదు ఏకంగా వైసీపీ ప్రభుత్వం లోని పెద్దలంతా ఆయనకు భక్తులుగా ఉండేవారు. ఇక స్వామి ఏమి చెబితే అదే వేదవాక్కుగా వైసీపీ రాజ్యంలో నడచింది. విశాఖను రాజధానిగా చేసుకోమని తూర్పు నుంచి పాలిస్తే మంచి ఫలితాలు వస్తాయని జగన్ కి చెప్పింది కూడా స్వామీజీయే అని అప్పట్లో ప్రచారం కూడా పెద్ద ఎత్తున సాగింది.

తరువాతి బాగం 2 పేజీలో ...

# అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ తో ప్రధాని మోదీ భేటీ

**- పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల పై చర్చలు**

**- అక్షరధామ్‌ను సందర్శించిన వాన్స్ కుటుంబం**

**న్యూ ఢిల్లీ :** అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తన కుటుంబంతో కలిసి నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా సోమవారం దేశ రాజధాని చేరుకున్న వాన్స్ కు ఢిల్లీ విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. అనంతరం వాన్స్, ప్రధాని మోదీ తో ఆయన నివాసంలో ద్వైపాక్షిక భేటీ జరిపారు. తన నివాసానికి వచ్చిన వాన్స్ కుటుంబ సభ్యులకు ఎదురేగి మోదీ వారిని సాదరంగా లోపలకు ఆహ్వానించారు. భారత సాంప్రదాయ దుస్తులను ధరించిన వాన్స్ పిల్లలతో మోదీ ముచ్చట్లాడారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై ఇప్పటికే ఇరు దేశాల ప్రతినిధుల బృందాల మధ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఇరువురు నేతలు కూడా సమావేశమయ్యారు. వాణిజ్య ఒప్పంద అంశాల పై చర్చించారు. అలాగే ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం పై, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడం పై ఇరువురు చర్చించారు. వివిధ ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల పై, పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల పై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. అధ్యక్షుడు ట్రంప్‌కు అభినందనలు తెలియచేస్తూ మోదీ, ఈ ఏడాది చివరిలో గా ట్రంప్ భారత్ లో పర్యటించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా అనుసరిస్తున్న వాణిజ్య విధానం పై భారత్ ఆందోళనలను కూడా ఈ సందర్భంగా మోదీ తెలియచేశారని భావిస్తున్నారు. చర్చల అనంతరం వాన్స్ కుటుంబానికి ప్రధాని మోదీ ఆతిథ్యం ఇచ్చారు. వాన్స్ తో పాటు వచ్చిన అమెరికా ప్రతినిధి బృందం కూడా ఈ ఆతిథ్యంలో పాల్గొంది. అంతకుముందు వాన్స్ కుటుంబం ఢిల్లీ లోని స్వామి నారాయణ్ అక్షరధామ్‌ను సందర్శించింది. అక్కడ లభించిన ఆతిథ్యాన్ని, అబ్బురపరిచిన ఆలయ నిర్మాణ శైలిని, కట్టడాన్ని ప్రశంసిస్తూ వాన్స్, ఆలయ ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు. నాలుగు రోజుల పాటు సాగే వాన్స్ పర్యటనలో దౌత్యపరమైన కార్యకలాపాలతో పాటూ ఇటు సాంస్కృతిక పరమైన అంశాల పై కూడా దృష్టి సారించనున్నారు.



# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

**వాటికన్ సిటీ :** ప్రముఖ పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మరణించారు. వాటికన్ కామెర్లెంగో కార్డినల్ కెవిన్ ఫెర్రెల్ ఈ విషాద వార్తను ప్రకటించారు.వాటికన్ సిటీ: పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. సోమవారం ఉదయం ఏడున్నరకు చనిపోయినట్లు వాటికన్ వర్గాలు ప్రకటించాయి. దీని పై వీడియో ప్రకటనను వాటికన్ విడుదల చేసింది. వాటికన్ కామెర్లెంగో కార్డినల్ కెవిన్ ఫెర్రెల్ ఈ విషాద వార్తను ప్రకటించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్ వాటికన్ సిటీలో కన్నుమూశారు. ఉదయం 7:35 గంటలకు రోమ్ లోని జెమెల్లి ఆసుపత్రిలో ఫ్రాన్సిస్ కన్నుమూశారు. నిన్న ఈస్టర్ వేడుకల్లో ఆయన పాల్గొనడం విశేషం. ఆయన 88 సంవత్సరాల వయస్సులో మరణించారు. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితమై పనిచేశారు. ఆయన జీవితం విలువలతో నిండి ఉందని, విశ్వాసం, ధైర్యం, సార్వత్రిక ప్రేమకు పోప్ ప్రతీక అని ఫెర్రెల్ తెలిపారు. 1936 డిసెంబర్ 17 న అర్జెంటీనాలో జన్మించిన పోప్ ఫ్రాన్సిస్ 2013 మార్చి 13 న 266 వ పోప్‌గా ఎన్నికయ్యారు. మార్పునకు మార్గదర్శకుడు పాప్ ప్రావిన్స్. మార్చి 23 న, పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్య సమస్యల నుంచి కోలుకుని ఆసుపత్రి నుంచి పోప్ డిశ్చార్జ్ అయ్యారు. న్యూమోనియాతో ఐదు వారాల చికిత్స తరువాత ఆయన తిరిగి వాటికన్‌కు చేరుకున్నారు. వయస్సు, ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ఆయన సేవ విషయంలో మాత్రం వెనుకడుగు వేయకుండా ముందుకు కొనసాగారని చెప్పవచ్చు. 2013 లో పోప్ గా ఎన్నికైనప్పటి నుంచి ఫ్రాన్సిస్ చాలా విషయాల్లో తన ప్రత్యేకతను చూపించారు. వాటికన్ మార్పునకు, వాటికన్ ఆర్థిక వ్యవస్థ, పాలనను సంస్కరించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. మతపరమైన సంప్రదాయాలు, సమాజానికి ఉపయోగపడే అనేక విషయాలను అనుసరించారు. వలసదారులు, పేదలు, ఖైదీలు, అణగారినవారు అందరికీ చోటు ఇవ్వాలనే తపనతో ఆయన ముందుకు సాగారు. పర్యావరణ పరిరక్షణ, అణు ఆయుధాల పై వ్యతిరేకత, శాంతియుత జీవన విధానం పై ఆయన చేసిన ప్రచారం అనేక మందికి మార్గదర్శనం అయ్యింది. దీంతోపాటు చర్చిలలో మహిళలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు పోప్.



# సంపాదకీయం

## మానవ మనుగడకు సవాలుగా మారిన కాలుష్యం



సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణకోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటేచాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతోపాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూపరిరక్షణపై అవగాహనకోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 22న 'ధరిత్రి దినోత్సవం' జరుపు కుంటున్నారు. ... 1962లో అమెరికన్ సెనెటర్ నెల్సన్‌కి వచ్చి న ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. 1969లో నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించు కునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచ వ్యాపితమైంది. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుం టున్నాం.ప్రపంచ వ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది. మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఎదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

## పోప్ ఫ్రాన్సిస్ మృతి పై జగన్ దిగ్భ్రాంతి

**బెంగుళూర్ :** క్రైస్తవ మతగురు పోప్ ఫ్రాన్సిస్ మృతి వార్త వైసిపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. ఆయన మరణవార్త తనను ఎంతో కలచివేసిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన జగన్, పోప్ ఫ్రాన్సిస్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి అని పేర్కొన్నారు. కేవలం మతపరమైన నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆయన నిజమైన మానవతావాది అని కొనియాడారు. ప్రపంచం లోని పేదల కోసం పోప్ పోరాడిన విధానం స్ఫూర్తిదాయకమని అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ తన హయాంలో చర్చిలో అనేక మార్పులకు నాంది పలికారని జగన్ చెప్పారు. కోట్లాది క్రైస్తవ విశ్వాసుల మనసుల్లో ఆయన తనదైన ముద్ర వేసినట్టు తెలిపారు. పోప్ తన విధానాల్లో వినయం, కరుణకు పెద్దపీట వేసినట్లు జగన్ కొనియాడారు. లాటిన్ అమెరికా నుంచి పోప్ పదవికి ఎంపికైన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి పోప్ ఫ్రాన్సిస్. ఈ విషయాన్ని జగన్ ప్రత్యేకంగా గుర్తు చేశారు. మతపరమైన పరిమితులను దాటి, ప్రపంచ శాంతి కోసం పాటుపడిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ జీవితమంతా అణగారిన వర్గాలకు అండగా నిలవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని జగన్ అన్నారు. ఆయన ఆశయాలు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. కరుణ, సహనంతో కూడిన ఆయన మాటలు కోట్లాదిమందికి శాంతిని అందించాయన్నారు. ప్రతి మాట, ప్రతి చర్యలో మానవత్వం వెల్లివిరిచిందని జగన్ కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఆయన వ్యక్తిత్వాన్ని గట్టి చూపించిందని గుర్తు చేశారు.పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాంతి చేకూరాలని తాను ప్రార్థిస్తున్నట్లు జగన్ తెలిపారు. ప్రపంచం ఒక్క గొప్ప నేతను కోల్పోయిందని, ఈ లోటు భర్తీ అయ్యేది కాదని అన్నారు. ప్రత్యేకించి క్యాథలిక్ సమాజానికి ఇది తీరనిలోటు అని జగన్ తేల్చిచెప్పారు.ఆయన జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సింది చాలా ఉందని జగన్ అన్నారు. పోప్ ఆశయాలు, ఆయన విన్నప స్వభావం, సేవాభావం ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.



## పోప్ మృతికి మోదీ సంతాపం



**న్యూఢిల్లీ :** పోప్ ఫ్రాన్సిస్ (88) సోమవారం కన్నుమూశారు. వాటికన్ సిటీ లోని తన నివాసం లోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి భారత ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత ప్రజల పట్ల పోప్‌కి ఉన్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని అని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారిద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ షేర్ చేశారు. పోప్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాథలిక్ సమాజానికి నా హృదపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాదిమంది కరుణ, వినయం ఆధ్మాత్మిక ధైర్యం యొక్క దీపస్తంభంగా ఉన్న పోప్ ఫ్రాన్సిస్‌ను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు. చిన్నప్పటి నుంచి ఆయన ప్రభు వైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు. ఆయనతో కలిసి నేను కొన్ని సమావేశాల్లో పాల్గొన్నాను. సమ్మిళిత, సమగ్ర అభివృద్ధికి ఆయన నిబద్ధత నాకు ఎంతో ప్రేరణనిచ్చింది. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది అని మోదీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఇటలీ లోని అపులియాలో జరిగిన జి 7 శిఖరాగ్ర సమావేశానికి హాజరైన నరేంద్ర మోదీ పోప్ ఫ్రాన్సిస్ ని కలిశారు. ఆ సందర్భంగా పోప్ ని మోదీ హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోదీ ఎక్స్‌లో షేర్ చేశారు.

## జగన్ రాజ గురువుకు భారీ షాక్

**మొదటి పేజీ తరువాయి భాగం...** ఆ మాట మేరకే మూడు రాజధానులు అన్న నినాదాన్ని జగన్ అందుకున్నారని కూడా అంటారు. ఇవన్నీ పక్కన పెడితే స్వామీజీ వైసీపీ హయాంలో పీఠాలను అభివృద్ధి చేసే క్రమంలో భీమిలీలో ప్రభుత్వం విలువైన భూములను కట్ట బెట్టింది. అలాగే తిరుమలలో కూడా పీఠం తరఫున భవన నిర్మాణానికి కూడా అనుమతులు మంజూరు అయిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక భీమిలీ భూములకు అనుమతులు రద్దు చేసింది. తిరుమలలో పీఠం తరఫున నిర్మించిన భవనం అక్రమ నిర్మాణం అని తిరుమల తిరుపతి దేవస్థానం అంటోంది. దీంతో పాటుగా ప్రపంచ ఆరాధ్యనీయ మైన ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలలో అక్రమ నిర్మాణాల పై కఠినంగా వ్యవహరించాలని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శరవేగంగా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో తాజాగా తిరుమల లోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల లోని సారాంశం ప్రకారం చూస్తే కనుక పదిహేను రోజులలో తిరుమల లోని శారదాపీఠం మఠం ఖాళీ చేసి భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు. ఇక చూస్తే కనుక గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు టీటీడీ అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఆ సదరు నివేదిక ఆధారంగా చేసుకుని శారదాపీఠం భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఇదిలా ఉంటే ఇంతకు ముందే ఈ పీఠం భవనం విషయంలో టీటీడీ ఒకసారి పీఠానికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. అయితే ఈ నోటీసుల మీద శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇపుడు మరోసారి నోటీసులు పీఠానికి వెళ్ళాయి. మరి పీఠం నిర్వాహకులు ఏమి చేస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఏపీ మద్యం కుంభకోణం రాజ్ కసిరెడ్డి అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి భాగం...** ఇదిలా ఉంటే గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్టు గుర్తించిన ఏపీ ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించింది. అప్పట్లో నాసిరకం మద్యాన్ని ఎక్కువ ధరలకు విక్రయించడం ద్వారా భారీగా డబ్బులు వెనకేసుకున్నట్టు వైసిపి ప్రభుత్వ పెద్దల పైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు. మిథున్ రెడ్డి ని విచారించిన సిట్ అధికారులు, సిఐడి సిట్ అధికారులు ఇప్పటికే వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ని సుదీర్ఘంగా ప్రశ్నించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మద్యం కుంభకోణం ఎలా జరిగింది?, ఎలా డబ్బులు చేతులు మారాయి?, దీని వెనుక కుట్రలో ఎవరెవరు ఉన్నారు? అనే అంశాల మీద మిథున్ రెడ్డిని పోలీసులు ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎంపీగా ఉన్న విజయ సాయి రెడ్డి ఇంట్లో మద్యం కుంభకోణానికి సంబంధించి జరిగిన చర్చల వివరాలను కూడా మిథున్ రెడ్డి ని అధికారులు ఆరా తీశారు. ఇక తాజాగా ఈ కేసులో రాజ్ కసిరెడ్డి ని అరెస్ట్ చేయడంతో కేసులో ముందు ముందు ఏం జరగబోతుందో అన్నది ఉత్కంఠ రేపుతోంది.

## పునర్నిర్మాణ శంకుస్థాపన సభకు 5 లక్షల మంది

**అమరావతి పెన్ సత్తా :** అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్న సందర్భంగా సుమారు ఐదు లక్షల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై సోమవారం ఉదయం మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. దీనికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సిఎస్ విజయానంద్, నోడల్ అధికారి వీరపాండ్యన్ హాజరయ్యారు. పర్యటన విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యల పై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం కావడంతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో తెలుగుదేశం గెలుపు తరువాత తొలిసారి ప్రధాని రాజధానికి వస్తున్న సభ కావడంతో ప్రభుత్వం కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రధాని మోదీ ఎపి పర్యటనలో భాగంగా మే 2 న సాయంత్రం 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరానికి చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్ల పై చర్చించామన్నారు. భారీ ఎత్తున జన సమీకరణ ద్వారా ఘన స్వాగతం పలకాలని భావిస్తోంది. సుమారు ఐదు లక్షల మంది జనాభా వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం విజయవాడ, గుంటూరు నుండి ఏడు రోడ్లను గుర్తించారు. వెలగపూడి సచివాలయం వెనుకభాగంలో సభా వేదికను నిర్మించనున్నారు. అక్కడ నుండి విట్ యూనివర్సిటీ, వెలగపూడి, మందడం, ఐనవోలు, నేలపాడు వెళ్లేందుకు దారులు ఉన్నాయి. గతంలో కృష్ణాయపాలెం నుండి సెక్రటేరియట్‌కు ఉన్న రోడ్డును కూడా పునరుద్ధరించాలని నిర్ణయించారు. దీంతో ట్రాఫిక్ కు పెద్దగా సమస్య లేకుండా ఉండేలా చూస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే వాహనాల కోసం వెలగపూడి, కరకట్ట దగ్గర్లో పార్కింగు ఏర్పాటు చేశారు. సభా వేదికకు నాలుగు వైపులా ఒక్కోచోట వెయ్యి వాహనాలు ఆపేలా పార్కింగును గుర్తించారు. ఎక్కడి కక్కడ స్థలాలు ఖాళీగా ఉండటంతో పార్కింగు సమస్య పెద్ద యెత్తున ఉండకపోవచ్చని భావిస్తున్నారు. కరకట్ట వెంట అదనపు రోడ్డును విస్తరిస్తున్నారు. అమరావతికి వెళ్లే మంగళగిరి, తుళ్లూరు, గుంటూరు, నీరుకొండ వైపు నుండి అన్ని రోడ్లనూ పునరుద్ధరించారు. అలాగే ఎక్కడికక్కడ నీరు, మజ్జిగ, ఇతర వసతులూ కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లనూ పూర్తిచేసి అధికారులను నియమించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తోపాటు, రైతుల నుండి కూడా ప్రధానికి బోకే ఇప్పించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో రైతులు, ప్రజలు సభకు వెళ్లేలా సమావేశాలు పూర్తి చేశారు. దూర ప్రాంతం కూడా కాకపోవడంతో తాడి కొండ, మంగళగిరి, పెదకూరపాడు, గుంటూరు, విజయవాడ నగరాల నుండి పెద్దయెత్తున జనసమీకరణ చేయనున్నారు. మే రెండో తేదీన సాయంత్రం మూడు గంటలకు ప్రధాని అమరావతి ప్రాంతానికి చేరుకుంటారు. హెలిప్యాడ్ నుండి రోడ్ షో ద్వారా నాలుగు గంటలకు సభావేదిక వద్దకు చేరుకుంటారు. ఐదు గంటలకు సభ ముగించనున్నారు. వేసవి దృష్ట్యా సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.



# ముంబైలో సిద్ధి వినాయక స్వామిని కుటుంబసమేతంగా దర్శించుచుకున్న ఎంపీ



**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 21:** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వెస్ట్రన్ రైల్వే స్టడీ విజిట్ మహారాష్ట్ర ముంబైలో మూడు రోజులపాటు జరుగుతున్నది. ఈ పర్యటనలో భాగంగా సోమవారం ముంబై నగరంలో ప్రసిద్ధమైన సిద్ధి వినాయక మందిరాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సిద్ధి వినాయక ఆలయ ట్రస్ట్ వార్షిక ఆదాయాన్ని ఎక్కువ మొత్తంలో ఆడపిల్లల సంక్షేమం కొరకు వినియోగించడం, ముఖ్యంగా ఆడపిల్లల తల్లులకు ఫిక్స్ డిపాజిట్ చేయడం అనేది గొప్ప ఆలోచనని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బేటీ బచావో, బేటి పడావో నినాదాన్ని మరింత ముందుకు తీసుకెళు _న్నారని ప్రత్యేకంగా ఆలయ ట్రస్టు సభ్యులను అభినందించారు.

# నిర్ణిత సమయంలో వినతులు పరిష్కరించాలి జాయింట్ కలెక్టరు

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన వినతులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు ఎమ్ జహ్నవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న వినతులు గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని వినతుల పై సమీక్ష నిర్వహిస్తూ, ప్రజల నుండి వచ్చిన వినతులు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తు దారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డి ఆర్ డి ఎ, ఐ సి డి ఎస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు శచీ దేవి, కె అనంత లక్ష్మి, సరోజినీ, జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ రావు ,జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# జిల్లా ను సందర్శించిన ప్రిన్సిపల్ సేక్రెటరీ ఏ. సూర్యకుమారి







**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రిన్సిపల్ సేక్రెటరీ ఏ. సూర్యకుమారి జిల్లా సందర్శంచడమయినది. ఈ క్రమములో అనకాపల్లి కలెక్టర్ ఆఫీసు నందు జిల్లా అధికారులతో ఆమె సోమవారం సమీక్ష సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది. సివిల్ సుపిఎస్, వన్ స్టాప్ సెంటర్ ఒఎస్సీ పని తీరు పై ఆరా తీశారు, పోష్ యాక్ట్, షీ బాక్స్ ఏర్పాటు పై తగు సూచనలు జారీ చేశారు. పరిశ్రమల వున్న ప్రదేశములలో లైంగిక వేదింపుల పై ఎక్కువగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ఆదేశములు జారీ చేసియున్నారు. బాల్య వివాహాలు పూర్తిగా కట్టడి చేయాలని అందుకు మహిళా పోలీసుల పాత్ర చాలా కీలకమయినది తెలియజేశారు. టీనేజి ప్రెగ్నెన్సి పై దృష్టి సారించాలని, దాని వలన కలిగే అనర్ధాల పై ఎక్కువగా అవగాహన కల్పించాలని ఆదేశములు జారీ చేసియున్నారు. పోషణ పక్వాడ కార్యక్రమములో అన్నీ డిపార్ట్మెంటలు డాష్ బోర్డు లో డాటా ఎంట్రీ చేయాలని, తద్వారా రాష్ట్రం మెరుగైన స్థానం లో వుండునని తెలియజేశారు. శిశు ఆధార కార్డు, పుట్టిన సర్టిఫికేట్ త్వరగా అయ్యేటట్టు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వారిని కొరియున్నారు. పింక్ టాయిలెట్స్ నిర్మాణము త్వరిత గతిన పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కి ఆదేశములు జారీ చేశారు. టోల్ ఫ్రీ 112 (విమెన్ హేల్ప్ లైన్) నెంబర్ పై ఎక్కువగా ప్రచారం చేయాలని ఆదేశములు జారీ చేశారు. తదుపరి జిల్లాలో గల అందరి ఐసీడీఎస్, సీడీపీఒస్, సూపర్వైసర్ లతో సమీక్ష సమావేశము నిర్వహించారు. డిపార్ట్మెంటల్ అన్నీ ఆక్టివిటీస్ పై రివ్యూ చేయడం జరిగినది. సీడీపీఓ లు, సూపర్వైసర్ లు ఎక్కువగా హెరీమ్ విజిట్ లు చేయాలని లబ్దిదారులు వారు స్వతహాగా పోషణ ట్రాకర్ యాప్ లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, తద్వారా పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రముల ద్వారా సులువుగా పొందవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ యం. జాహ్నవి, ప్రాజెక్టు డైరెక్టర్ కె. అనంతలక్ష్మీ, నోడల్ ఆఫీసర్ యల్ సుజాత, జిల్లా లో అందరూ సీడీపీఓ, సూపర్వైసర్ లు ఒఎస్సీ, డీసీపీవో, ఎస్ఎఎ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మాతుంగా క్యారేజ్ వర్క్‌షాప్ అధ్యయన పర్యటనలో సీఎం రమేష్

**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 21:** మహారాష్ట్ర మాతుంగా క్యారేజ్ వర్క్‌షాప్ అధ్యయన పర్యటనలో డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన పాల్గొన్న రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు. సోమవారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్టడీ విజిట్ మహారాష్ట్ర మాతుంగా క్యారేజ్ వర్క్‌షాప్‌లో వెస్ట్రన్ రైల్వే సమక్షంలో రైల్వే బోర్డు కమిటీ సభ్యులు రైల్వే ఉన్నతాధికారులతో అధ్యయన పర్యటన నిర్వహించారు.









# వెయ్యేళ్ల భవిష్యత్ కోసం మా ప్రభుత్వ విధానాలు - మోదీ

**న్యూ దిల్లీ :** వచ్చే వెయ్యేళ్ల భవిష్యత్‌ను రూపొందించేలా తమ ప్రభుత్వ విధానాలను అమలుచేస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం తెలిపారు. సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ భారత దేశపు సమగ్రాభివృద్ధి అంటే ఏ గ్రామం, ఏ కుటుంబం, ఏ పౌరుడు వెనుకబడి ఉండకుండా ఉండటం అని తెలిపారు. ప్రస్తుతం భారత దేశ సమాజంలో యువత, రైతులు, మహిళలు గొప్ప లక్ష్యాలను నిర్దేసించుకుంటున్నారని అన్నారు. అయితే అసాధారణ లక్ష్యాలను నెరవేర్చు కోవడానికి, అసాధారణ వేగం అవసరమని మోదీ తెలిపారు. గత 10 ఏళ్లలో భారతదేశం ప్రభావంతమైన పరివర్తన దిశగా సాగుతోందని మోదీ చెప్పారు. సాంకేతిక యుగంలో పాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని, అవకాశాలను పెంచడం అని పేర్కొన్నారు. 2023 లో జి 20 శిఖరాగ్ర సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిందని, ప్రపంచం దానిని గుర్తించిందని మోదీ ప్రస్తావించారు. భారతదేశం ఇప్పుడు కేవలం పాల్గనడం లేదు. నాయకత్వం వహిస్తోంది అని మోదీ తెలిపారు. పేదల సమస్యల పై సున్నితంగా ఉండాలని, వారి గొంతును వినాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సివిల్ సర్వీసెస్ అధికారులను మోదీ కోరారు.



# యువ సమ్మేళన కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం పెన్ సత్తా :** ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, యువత హైదరాబాద్ కీయే యూత్ ట్రాన్స్ఫర్మేషన్ మిషన్, చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26 న నిర్వహించే యువ సమ్మేళనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కు సంబంధించి, ప్రత్యేకంగా రూపొందించిన బ్రౌచర్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ నెల 26 న ఎస్వీఎన్ నగర్ లో గల సుజాత కన్వెన్షన్ సెంటర్ మాజీ డి ఆర్ డి ఓ చైర్మన్, కేంద్ర రక్షణ శాఖ శాస్త్రీయ సలహాదారులు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారులు అయినటువంటి వ్యాప్తంగా డాక్టర్ జి సతీష్ రెడ్డి చే మోటివేషన్ క్లాస్ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హజరత్ ఖాదర్ వలి బాబా దర్గా అండ్ దర్బార్ షరీఫ్ డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్అంబేద్కర్, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొని ఉంటారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ సొసైటీ అధ్యక్షులు ప్రోగ్రాం ఇంచార్జ్ ఎం.రాము గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు ప్రోగ్రాం ఇంచార్జ్ వి.సత్యనారాయణ ప్రోగ్రాం టీం మెంబర్స్ పి.దుర్గాప్రసాద్ ఎస్.గురుప్రసాద్ ఎం.మధు కుమార్ , జి.లేఖ్య ఎం.ఉమ తదితరులు పాల్గొన్నారు.




# పోక్సో కేసులో నిందితుడికి 10సం.ల కఠిన కారాగారం, జరిమానా

**విజయనగరం పెన్ సత్తా ఏప్రిల్ 21:** జిల్లా బొబ్బిలి పోలీసు స్టేషన్లో 2024 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కింతలాంబ గ్రామానికి చెందిన కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ (29సం.లు)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 10 సం.ల కఠిన కారాగార శిక్ష, రూ.2,000/-లు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. కేసు వివరాల్లోకి వెళ్ళితే పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన 16 సంవత్సరాల బాలిక పార్వతీపురం పట్టణంలో ఏకలవ్య స్కూల్లో చదువుతున్నట్లు, ఆమె అవసరాల కోసం తన మామయ్యను రూ.3000/- లు కావాలని అడిగింది. ఆమె మామయ్య ఫోన్ ఫే ద్వారా బొబ్బిలిలో ఉంటున్న నిందితుడు మోహన్ కు పంపినట్లు, సదరు డబ్బులు తీసుకొనేందుకు ఆమె పార్వతీపురం నుండి బొబ్బిలికి వచ్చి, పట్టణంలో ఉంటున్న తన మామయ్య స్నేహితుడు కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ (29సం।।లు) వద్దకు వెళ్ళగా, డబ్బులు ఇస్తానని చెప్పి ఆమెను రూమ్ కు తీసుకువెళ్ళి, బాలిక పై అత్యాచారంకు పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని తన మామయ్యతో చెప్పగా వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయగా పార్వతీపురం పోలీసులు వచ్చి రిపోర్టు తీసుకొని జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బొబ్బిలి పోలీసు స్టేషనుకు ట్రాన్స్ఫర్ చేశారు. దీని పై బొబ్బిలి ఇన్స్పెక్టరు కె.సతీష్ కుమార్ పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను ఆరు మాసాల్లో పూర్తి అయ్యే విధంగా బొబ్బిలి పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు కె.సతీష్ కుమార్ చర్యలు చేపట్టగా, నిందితుడు కిల్లక మోహనరావు అలియాస్ మోహన్ (29సం।।లు) మైనరు బాలిక పై అత్యాచారంకు పాల్పడినట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 10 సం.లు కఠిన కారాగారం, రూ.2,000/- ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి రూ.5 లక్షల నష్ట పరిహారంను మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. ఈ కేసులో నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా, బొబ్బిలి ఇన్స్పెక్టరు కె.సతీస్ కుమార్ పర్యవేక్షణలో కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎం.మన్మధరావు, సి.ఎం.ఎన్. హెడ్ కానిస్టేబులు సిహెచ్.రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు, ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అభినందించారు.



# వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై నేడు జెపిసి సమావేశం

**న్యూ దిల్లీ :** వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వం వెంటనే వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై దృష్టి పెట్టింది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ జాయింట్ పార్లమెంటరీ కమిటి (జెపిసి) ఏప్రిల్ 22 న తేదీన తొలిసారి సమావేశం కానుంది. ఈ సమావేశం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలకు జరగనుంది. ఈ సమావేశంలో మొదటి సెషన్లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ గుప్తాతో, జమ్మూ కాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రదాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఎన్ ఝూతో ఈ కమిటీ చర్చలు జరపనుంది. రెండవ సెషన్లో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, 21 వ లా కమిషన్ ఛైర్మన్ డాక్టర్ జస్టిస్ బిఎస్ చౌహాన్ పాల్గొననున్నారు. చివరి సెషన్లో రాజ్యసభ సభ్యుడు, సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ పాల్గొననున్నారని జెపిసి ఛైర్మన్ పిబి చౌదరి వెల్లడించారు. కాగా, వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై జెపిసి ఛైర్మన్ పిబి చౌదరి మీడియాతో మాట్లాడుతూ జెపిసి కమిటీ రెండు విషయాల పై నిర్ణయాలు తీసుకుంది. దీనికి సంబంధించిన అడ్వర్టైజ్ మెంట్ అన్ని భాషల్లో ప్రింట్ అవుతుంది. దీంతో అందరూ అభిప్రాయాలు పంచుకోవచ్చు. రెండవది దీని కోసం వెబ్ సైట్ ను అందుబాటు లోకి తేనున్నాం. ప్రస్తుతం దీన్ని సెక్రటరీ జనరల్ పరిశీలిస్తున్నారు. సూచనలు పంపితే వెబ్ సైట్ క్రాష్ కాకుండా చూసుకోవడానికి టెక్నాలజీ అభివృద్ధికి మరికొంత సమయం పడుతుంది. క్యూ ఆర్ కోడ్ సౌకర్యంతో వెబ్ సైట్ త్వరలో ప్రారంభిస్తాం. సూచనలను పార్లమెంటు సభ్యులు సమీక్షిస్తారు అని ఆయన అన్నారు. ఈ కమిటీ సభ్యులు అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తారు. రాష్ట్రాల అభిప్రాయాలను పరిగనణ లోకి తీసుకుంటారు. మొదటగా మహారాష్ట్ర, ఆ తర్వాత మేలో ఉత్తరాఖండ్, జమ్మూ అండ్ కాశ్మీర్, పంజాబ్-హర్యానా జూన్లో పర్యటన ఉంటుంది అని ఆయన వెల్లడించారు.



# పోప్ మరణం బాధించింది

**అమరావతి పెన్ సత్థా:** పోప్ ఫ్రాన్సిస్ మరణం తనను ఎంతో బాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారని, శాంతి సందేశం ఇచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరుపున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాడ సానుభూతి ప్రకటించారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కూడా వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు.



# గోషా ఆసుపత్రిలో రాంకీ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 21:** స్థానిక గోషా ఆసుపత్రి లో సోమవారం రాంకీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పసిపిల్లలకు బేబీ కిట్స్, అలాగే గర్భిణీ మహిళలకు త్రాగునీరు కోసం 25 లీటర్ల సామర్థ్యం కల్గిన ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ను అందించడం జరిగింది. ఏప్రిల్ 21 నాడు రాంకీ ఇదే గోషా ఆసుపత్రిలో జన్మించారు. అయన జన్మించిన ఇదే ఆసుపత్రి లో ఎటువంటి అవసరాలు ఉన్న ముందుకు వచ్చి అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం అని జనసేన నాయకులు దూలం గోపి, మంగా ఈశ్వర్ తెలిపారు, అదేవిదంగా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి లో ఉన్న పసిపిల్లలు అందరికి బేబీ కిట్స్ ని అందచేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా నూకంబికా అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను ( గొల్ల బాబు ), లక్ష్మీనారాయణ, ఈసు, కృష్ణ, అభి, అన్వేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





# కారుణ్య నియామకాల పోలీసు కుటుంబాలతో సమావేశంలో ఎస్పీ

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి తన నిబద్ధతను చాటుతూ, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖకు చెందిన 13 మంది అమరులైన పోలీస్ సిబ్బంది పిల్లలకు వివిధ శాఖలలో కారుణ్య నియామకాలు పొందారు. ఇంకా నలుగురి నియామకాల ప్రక్రియ త్వరలో పూర్తి కాబోతోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వారి కుటుంబాలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక, సంక్షేమ ప్రయోజనాల పై సమగ్రంగా చర్చించి, సంబంధిత అంశాల పై జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) కి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కారుణ్య నియామకాల ద్వారా విధుల్లో చేరిన ఉద్యోగులకు జిల్లా పోలీస్ శాఖ తరఫున ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా, విధి పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏవో ఎ.రామ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ రావు, మినిస్టీరియల్ సిబ్బంది, జిల్లా పోలీస్ సంక్షేమ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.






# ఇక నుంచి సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్ధి మిత్ర కిట్లు

**అమరావతి పెన్ సత్తా :** రాష్ట ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకా లకు పేర్లు మార్పు చేసి కొనసాగిస్తోంది. విద్యార్థు లకు వైసీపీ ప్రభుత్వంలో జగనన్న విద్యా కానుక పేరుతో యూనిఫాం, పుస్తకాలు, ఇతర సామాగ్రి అందించేంది. 2024 లో ప్రభుత్వం మారిన వీటిని మార్పు చేయాలని నిర్ణయించారు. ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నారు. కిట్స్ పేరు మార్పుతో పాటుగా కొత్తగా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం గతంలో అమలైన జగనన్న విద్యా కానుక స్కీంను సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరిట కిట్లు అందించాలని నిర్ణయించింది. ఈ పథకాన్ని వేసవి సెలవుల తరువాత పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే రోజు జూన్ 12 న పంపిణీ చేయాలని డిసైడ్ అయింది. ఇందు కోసం కమిటీలను ఏర్పాటు చేసింది. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పర్యవేక్షణా బాధ్యతలను ఖరారు చేసింది. ఇక, ఈ కిట్లలో విద్యార్థి మిత్ర కిట్లో పాఠ్య, రాత పుస్తకాలు, వర్క్ బుక్స్, నిఘంటువులు, యూనిఫాం దుస్తులు, బ్యాగులు, బూట్లు, బెల్టులు ఉంటాయి. అదే విధంగా పాఠశాలల నిర్వహణ లోనూ మార్పులు చేసారు. ఈ కిట్స్ పంపిణీ కోసం ఏర్పాటు చేసిన కమిటీలకు మండల స్థాయిలో కమిటీకి ఎంఈఓ-2 అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఎంఈఓ-1, మండల ఇంజినీరు, ఎంఐఎస్ సమన్వయకర్త, డేటా ఎంట్రీ ఆపరేటర్, సీఎంఆర్టీతో సహా మరో ముగ్గురు సభ్యులుగా ఉంటారు. కిట్లను మండల స్టాక్ పాయింట్కు చేర్చడం, సరిచూసి రసీదులు అందజేయడం, యాప్ లో అప్ లోడ్ చేయడం, పాఠశాలకు చేర్చడం, పర్యవేక్షణ, రోజువారీ నివేదికలు, రికార్డుల నిర్వహణ బాధ్యతలు వీరు చూడాల్సి ఉంటుంది. పాఠశాల స్థాయిలో కమిటీకి ప్రధానోపాధ్యాయుడు, గ్రామ విద్యా సహాయకుడు, మహిళా పోలీస్, పేరెంట్ కమిటీ నుంచి ఇద్దరు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తారు.



Anakapalli
22-04-2025
PEN SATTA
Telugu Daily
పెన్ సత్తా
తెలుగు దిన పత్రిక


# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని కలిసిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు

**అనకాపల్లి, పెన్ సత్తా, ఏప్రిల్ 21:** అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని మర్యాద పూర్వకంగా కలిసి, జిల్లా లోని పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. సోమవారం ఈ సందర్భంగా ఎస్పీ వినతి పత్రంలోని అంశాలను గమనించి, వాటి పై త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారుల సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అప్పలనాయుడు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఎస్సై శేషగిరిరావు, మహిళా హెడ్ కానిస్టేబుల్ లలిత, జిల్లా కమిటీ సభ్యులు మొహిద్దిన్, అచ్చయ్య, శేషాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ కేసు కెలుకుతున్న ఏబీ వెంకటేశ్వరరావు

**అమరావతి పెన్ సత్తా :** గతంలో టీడీపీ ప్రభుత్వంలో నిఘా విభాగాధిపతిగా పనిచేసి, అనంతరం వైసీపీ ప్రభుత్వానికి టార్గెట్ అయి రెండు సార్లు సస్పెండ్ అయిన ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వర రావు అనంతరం క్లీన్ చిట్ తెచ్చుకున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో కీలక పదవులు ఆశించిన ఆయనకు నిరాశ ఎదురుకావడంతో స్వయంగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి వైసీపీని టార్గెట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇదే క్రమంలో గతంలో వైసీపీ హయాంలో తెరపైకి వచ్చిన కేసుల్ని ఒక్కొక్కటిగా టచ్ చేస్తున్నారు. ఇప్పటికే జగన్ కోడి కత్తి కేసులో నిందితుడిగా ఉన్న బాధితుడు జనిపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని కలిసి సాయం చేస్తానని హామీ ఇచ్చిన ఏబీ వెంకటేశ్వర రావు, సోమవారం కాకినాడ వెళ్లి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రమణ్యం కుటుంబాన్ని కలిశారు. అనంతరం వారితో కలిసి ఎస్పీ వద్దకు వెళ్లి ఈ కేసు పునర్ విచారణ చేయాలని కోరారు. గత ప్రభుత్వ బాధితుల పక్షాన అవసరం అయితే ప్రభుత్వ పెద్దలను కలుస్తానని ఏబీ తెలిపారు. వారు స్పందించకపోతే ఆందోళన చేస్తానని వెల్లడించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో పోలీసులను ద్వారంపూడి మెనేజ్ చేశారని ఏబీ వెంకటేశ్వర రావు ఆరోపించారు. ద్వారంపూడి బియ్యం కేసులో పురోగతి లభించడం లేదన్నారు. వీధి సుబ్రహ్మణ్యం హత్య అత్యంత నీచమైనదని ఆయన తెలిపారు. అనంత బాబుని కాపాడడానికి గత ప్రభుత్వం ఎన్నో అడ్డ దారులు తొక్కిందన్నారు. దర్యాప్తును తూతూ మంత్రంగా చేశారన్నారు. హంతకుడిని ఎలా బయటకు తీసుకురావాలనే చార్జిషీట్ వేశారన్నారు. ముద్దాయి చెప్పిన స్టోరీనే చార్జీ షీట్ లో పెట్టారన్నారు. పాలకుల కనుసన్నల్లో పోలీసులు చార్జీ షీట్ వేశారని ఆరోపించారు. ఏం చేసినా చెల్లుంతుందనే విధంగా జగన్ వ్యవహరించాడని ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపించారు.



# ఇక ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్త

**- జగన్ పాలనలో దళితులకు సామాజిక న్యాయం**
**- ఎస్‌సి విభాగ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సజ్జల**

**తాడేపల్లి పెన్ సత్తా :** రాష్ట్రంలో దళితులకు వైసిపి తోనే సామాజిక న్యాయం లభించిందని, కూటమి పాలనలో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, దీనికోసం ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్త వెళ్లాలని వైసిసి కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లి లోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం జగన్ పాలనలో దళితులకు సామాజిక న్యాయం, ఎస్సి విభాగ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సజ్జల పాల్గొన్నారు. రాష్ట్రంలో దళితులకు వైసిపితోనే సామాజిక న్యాయం లభించిందని, కూటమి పాలనలో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, దీనికోసం ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్త వెళ్లాలని వైసిసి కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. తాడేపల్లి లోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఎస్సి విభాగ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. దీనికి హాజరైన సజ్జల మాట్లాడుతూ గడప గడపకూ వైసిపి వెళ్లి దళితులను ముందుకు నడిపించిందని తెలిపారు. కూటమి నాయకులు గెలిచిన ఏడాది లోపే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడిందని, రెడ్ బుక్ పేరుతో అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. దేశం గర్వించే రీతిలో విజయవాడ నడి బొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. నాయకులు సుధాకర్‌బాబు, కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో దళితులను అంటరానివారిగా చూస్తున్నారని, వారి పై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు జగన్ అండగా ఉన్నారని పేర్కొన్నారు. విజన్ పేరుతో చంద్రబాబు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని తెలిపారు. ఎస్సి లపై అరాచకాలు జరుగుతుంటే పవన్ నోరెత్తడం లేదని విమర్శించారు. ఎంపి గొల్లబాబూరావు, మాజీ మంత్రి తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగన్ దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని అన్నారు. దళితవాడల్లో పార్టీ వ్యవస్థాగత నిర్మాణం పై ఎమ్మెల్సీ మొండి తోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటికీ వైసిపి కార్యకర్తల వెళ్లాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న దోపిడీ, అరాచకాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. దళితు లపై జరుగుతున్న దాడులనూ వివరించాలని తెలిపారు. గ్రామస్థాయి నుండి పార్టీలో యువత చైతన్యవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర రావు, కొరుట్ల శ్రీనివాసులు, కైలే అనిల్, జోగారావు, రాజశేఖర్ తదితరులు మాట్లాడారు.



# మోసాల బాధితులకు రూ. 15 వేల కోట్లు చెల్లించనున్న ఇడి

**న్యూ ఢిల్లీ :** రియల్ ఎస్టేట్, పోంజీ, ఇతర మోసాల కేసులో బాధితులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 15 వేల కోట్ల విలువైన ఆస్తులను ఇడి తిరిగి చెల్లించనుంది. ఈ విషయాన్ని ఇడి అధికారులు సోమవారం వెల్లడించారు. ఆర్థిక నేరాల ద్వారా మోసపోయిన చట్టబద్ధమైన యజమానులు, హక్కుదారులు తమ ఆస్తులను తిరిగి పొందేవిధంగా గత ఏడాది నుంచి ఇడి దూకుడుగా కార్యాచరణ నిర్వహిస్తుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం గత కొన్నేళ్ల నుంచి ఇప్పటి వరకూ ఇడి తాను స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల నుంచి రూ. 31,951 కోట్ల విలువైన ఆస్తులను తిరిగిచ్చింది. ఇందులో రూ. 15,201.65 కోట్ల విలువైన ఆస్తులను 2019-21 మధ్యకాలంలో తిరిగిచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)లోని సెక్షన్ 8(8) కింద ఆస్తులను తిరిగి బాధితులకు కేటాయిస్తున్నట్లు ఇడి అధికారులు తెలిపారు.




# గుజరాత్ లో రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన

**అమరావతి పెన్ సత్తా :** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణపు పనుల పున ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో అమరావతి నిర్మాణంలో భాగంగా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణతో పాటు ఉన్నతాధికారుల బృందం గుజరాత్‌లో పర్యటిస్తోంది. రెండో రోజు సోమవారం మంత్రి బృందం పర్యటన కొనసాగుతోంది. ఇవాళ ఉదయం 8.30 గంటలకు అహ్మదాబాద్ శివారు గ్యాస్పూర్‌లో జిందాల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను మంత్రి బృందం సందర్శించింది. తర్వాత అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంను పరిశీలించనుంది. అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీలో భారీ క్రికెట్ స్టేడియం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనుంది. నరేంద్ర మోదీ స్టేడియంతో పాటు స్పోర్ట్స్ సిటీ పరిశీలించనున్నారు. అమరావతి నిర్మాణంలో భాగంగా పలు కట్టడాలు, ప్రాంతాల అధ్యయనానికి మంత్రి నారాయణ బృందం రెండు రోజుల గుజరాత్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణపు పనులు వేగం పుంజుకుంటున్నాయి. ఈ క్రమంలో అమరావతి నిర్మాణంలో భాగంగా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణతో పాటు ఉన్నతాధికారుల బృందం గుజరాత్‌లో పర్యటిస్తోంది. ఆదివారం ఆ రాష్ట్రం లోని ఏక్తా నగర్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ భారీ విగ్రహాన్ని మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. ఆ క్రమంలో పటేల్ విగ్రహ నిర్మాణానికి ఉపయోగించిన సాంకేతికతతో పాటు మెటీరియల్, ఇతర అంశాలను నిర్మాణ సంస్థ ప్రతినిధులు, గుజరాత్ ఉన్నతాధికారులు, మంత్రి నారాయణ బృందానికి సోదాహరణగా వివరించారు. అనంతరం అహ్మదాబాద్ శివారులో ఇంటర్నేషనల్ ఎకనామిక్ సిటీగా 860 ఎకరాల్లో సెజ్‌లు, కంపెనీలతో నిర్మించిన గిఫ్ట్ సిటీ ని ఈ బృందం సందర్శించింది. అమరావతిలో నిర్మించే భారీ విగ్రహాల కోసం పటేల్ విగ్రహ నిర్మాణాన్ని మంత్రి నారాయణ,సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారథి భాస్కర్‌తో పాటు గ్రీనింగ్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు తదితర బృందం అధ్యయనం చేసింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీ ప్రజలు కూటమికి పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించిన పనుల్లో వేగం పెరిగింది. అయితే అమరావతి పునర్ నిర్మాణ పనులను మే 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.






# ఏపీ గ్రూప్ 1 మెయిన్స్ షెడ్యూల్ రిలీజ్

**అమరావతి పెన్ సత్తా :** గ్రూప్ 1 మెయిన్స్‌కు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏ పి పి ఎస్ సి) గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 3, 2025 నుండి మే 9, 2025 వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.ప్రతి రోజు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష సమయంగా నిర్ణయించారు. పరీక్షల వివరాలు: మే 3, 2025: తెలుగు (అర్హత పరీక్ష) మే 4 ఇంగ్లీష్ (అర్హత పరీక్ష), మే 5 పేపర్-1 జనరల్ ఎస్సే, మే 6 పేపర్-2 భారతదేశం మరియు ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతి మరియు భూగోళశాస్త్రం, మే 7 పేపర్-3: పాలిటీ, రాజ్యాంగం, పరిపాలన, చట్టం మరియు నీతి, మే 8 పేపర్-4 భారతదేశం మరియు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ మరియు అభివృద్ధి, మే 9 పేపర్-5 సైన్స్, టెక్నాలజీ మరియు పర్యావరణ సమస్యలు. ఈ మెయిన్స్ పరీక్షలు డిస్క్రిప్టివ్ విధానంలో జరుగుతాయి. ప్రశ్నపత్రాలను ట్యాబ్లెట్‌లలో చూపిస్తారు, అయితే అభ్యర్థులు పెన్నుతో కాగితం పై సమాధానాలు రాయాల్సి ఉంటుంది. అర్హత పరీక్షలైన తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం ఏ పి పి ఎస్ సి అధికారిక వెబ్‌సైట్ psc.ap.gov.in ను సందర్శించగలరు. హాల్ టిక్కెట్లు పరీక్ష తేదీకి వారం ముందు విడుదలయ్యే అవకాశం ఉంది.



# రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన రిటైర్డు పోలీస్ అధికారి

## - హైకోర్టుకు తెలిపిన సుబ్రమణ్యం రెడ్డి

**అమరావతి పెన్ సత్తా :** రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని 60 ఏళ్ల రిటైర్డు పోలీసు అధికారి సుబ్రహ్మణ్యం రెడ్డి హైకోర్టుకు చెప్పారు. ఏ కేసు నమోదు చేశారో చెప్పకుండా తిరుపతి నుంచి బలవంతంగా విజయవాడ తీసుకొచ్చారన్నారు. దర్యాప్తు పేరుతో పోలీసులు అనుచితంగా వ్యవహరించారని, కేన్సర్‌తో బాధపడుతున్న తన భార్యకు కనీసం మందులు కొనే సమయం కూడా పోలీసులు ఇవ్వలేదని చెప్పారు. అనారోగ్యం కారణంగా రైలులో వస్తానని చెప్పినా తనతో పోలీసులను పంపి విజయవాడ తీసుకొచ్చారని చెప్పారు. ఈ వివరాల తర్వాత హైకోర్టు, సిట్ దర్యాప్తు అధికారే కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాలంది. దర్యాప్తు అధికారి శ్రీహరి బాబు ను సుమోటోగా ప్రతివాదిగా చేర్చింది. సుబ్రహ్మణ్యం రెడ్డి ఏ కేసు లోనూ నిందితుడు కానప్పుడు ఆయన విషయంలో ఎందుకు పోలీసులు దారుణంగా వ్యహరించారని ప్రశ్నించింది. సుబ్రహ్మణ్యం రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయాలంటే దర్యాప్తు అధికారే తిరుపతికి వెళ్లి ఆయన ఇంట్లోనే రికార్డు చేయాలంది. వాంగ్మూలం నమోదు చేసేప్పుడు దర్యాప్తు అధికారి తప్ప ఇతరులు ఉండకూడదని చెప్పింది. తమ అనుమతి తీసుకోకుండా ఏ పోలీసు అధికారి కూడా సుబ్రహ్మణ్యం రెడ్డి ఇంటికి వెళ్లకూడదని తేల్చి చెప్పింది. తదుపరి విచారణను ఈ నెల 28 కి వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ కె మన్మథరావుతో కూడిన ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. 60 ఏళ్ల రిటైర్డు పోలీస్ ఆఫీసర్ టి బాల సుబ్రహ్మణ్యం రెడ్డిని గుర్తు తెలియని పోలీసులు ఈ నెల 16 వ తేదీ రాత్రి 11:50 గంటలకు తిరుపతి లోని ఆయన ఇంటి నుంచి తీసుకెళ్లారని, ఆయన ఆచూకీ తెలియడం లేదని వైసిపి నేత మేకా వెంకటరామి రెడ్డి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. గత ఆదేశాల మేరకు సుబ్రహ్మణ్యం రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు వచ్చి పై వివరాలు చెప్పడంతో హైకోర్టు పోలీసుల పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 24 కు వాయిదా వేసింది.



# నక్సలైటు పేరుతో బెదిరింపులకు పాల్పడిన నకిలీ నక్సల్ అరెస్టు

## - విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు

**విజయనగరం పెన్ సత్తా ఏప్రిల్ 21:** పట్టణంలో ప్రముఖ వ్యక్తులను నక్సలైటు పేరుతో బెదిరింపు లేఖలు పంపి, డబ్బు దోచుకోవడానికి ప్రయత్నించిన నకిలీ నక్సలైటు అయిన పెందుర్తి మండలం, చినముషిడివాడకు చెందిన కుచ్చర్లపాటి వెంకట బంగార్రాజు ను విజయనగరం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లుగా వన్ టౌన్ పోలీసు స్టేషనులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ యాక్షన్ కమిటీ ఎ.ఓ.బి. కామ్రేడ్ సాయన్న అలియాస్ బిర్సా పేరుతో బెదిరింపు లేఖలను విజయనగరం పట్టణం లోని ఇద్దరు ప్రముఖులకు పంపి, ఒకరిని రూ. 25 లక్షలు, మరొకరిని రూ. 20 లక్షలు డబ్బులు డిమాండు చేసినట్లుగా సంబంధిత వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయనగరం వన్ టౌన్, టూ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన విజయనగరం వన్ టౌన్ పోలీసులు పలు సిసి పుటేజులను పరిశీలించి, సాంకేతికత ఆధారంగా బెదిరింపు లేఖలు పంపిన వ్యక్తిని పెందుర్తి మండలం చినముషిడివాడకు చెందిన కుచ్చర్లపాటి వెంకట బంగార్రాజు గా గుర్తించి, అతడి కదలికల పై నిఘా పెట్టామన్నారు. విజయనగరం పట్టణంలో బాలాజీ జంక్షను వద్ద వన్ టౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా కుచ్చర్లపాటి వెంకట బంగార్రాజును అరెస్టు చేసి, అతను వినియోగిస్తున్న మోటారు సైకిలు, విప్లవ సాహిత్యం, మొబైల్ ఫోను, ముఖం కనిపించకుండా వినియోగించిన హెల్మెట్ ను సీజ్ చేసామన్నారు. ఈ తరహా నేరాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని, అటువంటి వ్యక్తుల పై కఠిన చర్యలు తప్పవని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ బి. సురేంద్ర నాయుడు, హెచ్సీ ఎ.రమణరావు, కానిస్టేబుళ్ళు పి.శివ శంకర్, ఎన్.గౌరి శంకర్ లను డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు అభినందించారు.



# ఎన్టీపీసీలో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవం ముగింపు కార్యక్రమం

**పరవాడ పెన్ సత్తా ఏప్రిల్ 21:** ఏప్రిల్ 14 నుండి 21-2025 వరకు ఎన్టీపీసీ సింహాద్రిలో సిఐఎస్ఎఫ్ నిర్వహించిన జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక పోరాటం, తరలింపు అగ్నిమాపక ప్రదర్శనతో ముగిసింది. ఈ సందర్భంగా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎన్టీపీసీ సింహాద్రి) సమీర్ శర్మ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దీపిక లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నీతా శర్మ, ఇతర ప్రముఖులు, ఎన్టీపీసీ సింహాద్రి సీనియర్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్టీపీసీ సింహాద్రి భద్రత, అగ్నిమాపక రక్షణలో సిఐఎస్ఎఫ్ సేవలు & పాత్రను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ ప్రశంసించారు. కార్యాలయంలో అగ్నిమాపక భద్రతా చర్యలు యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన సభకు వివరించారు. శ్రీరామ్ లఖన్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ (ఫైర్ వింగ్), సిఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్టీపీసీ సింహాద్రి ప్రసంగించారు. వారంలో నిర్వహించిన వివిధ కార్యకలాపాలను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎన్టీపీసీ ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, పాఠశాల పిల్లలకు అగ్ని ప్రమాద నివారణ పై, అగ్ని భద్రత పై సమగ్రంగా అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమానికి ముందు, ముఖ్య అతిథి, ఇతర విశిష్ట ప్రముఖులు వారం పాటు జరిగిన వివిధ కార్యక్రమాల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పోటీల్లో విజేతలను బహుమతులు అందజేసి సత్కరించారు. చిత్రలేఖనం పోటీ, నినాద రచన, క్విజ్ & వ్యాసరచన పోటీలు మొదలైన వాటిలో విజేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో ఎన్టీపీసీ సింహాద్రి ఇన్‌స్పెక్టర్ (ఫైర్ వింగ్) శ్రీ రాజేష్ కుమార్ ముఖ్య అతిథికి ధన్యవాదాల ప్రసంగంతో ముగిసింది.







# 106 సంవత్సరాల పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**బాపట్ల పెన్ సత్తా:** చీరాల మండలం లోని దేవాంగపురి పంచాయతీలోని ఉన్న శంకరయ్య మండల ప్రజాపరిషత్తు ప్రైమరీ పాఠశాల 106 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి విశ్రాంత ఉపాధ్యాయులు గౌరబత్తిని సూరి బాబు మాట్లాడుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రవేట్ పాఠశాలాల కంటే ఎక్కువగా మన శంకరయ్య ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ఉన్నతమైన విద్య ఆంగ్ల మధ్యం లోనే బోధించడం హర్షణీయమని కొనియాడారు. మరొక విశిష్ట అతిథి జంద్రపేట బట్ట వీరన్న & బీరక నాగయ్య ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్సన్ మాట్లాడుతూ వార్షిక కార్యక్రమానికి ప్రసంగం చేయడము నాకు గర్వంగా ఉందన్నారు. నేటి బాలలే మన రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తు, ఈరోజు నేను చూస్తున్న అద్భుతమైన విద్యా ముఖాలు వివిధ స్థాయిల్లో అవార్డులు పొందటం, వారి ప్రతిభను ప్రదర్శించడం ద్వారా పెరుగుతాయి. కచ్చితంగా మీరు దేశ ప్రియ పౌరులు అవుతారు, గొప్ప విజయంతో పేరు, కీర్తి అలాగే ఉన్నత విలువలు సాధించడానికి దోహద పడదాయని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడవుల సుభాషిణి, వీరప్పనేని నీలిమ, కందుల శివ కుమారి, గుత్తి ఉమాదేవీ, మద్రు రత్న మాణిక్యం , జెల్లీ రజనీ కుమారి, లక్ష్మి మొదలుగు ఉపాధ్యాయులు సభను సాంస్కృత కార్యక్రమాలతో, చిన్నపిల్లలతో విజయవంతంగా నిర్వహించారు. శ్రీ వివేకనంద ఫ్రెండ్స్ సంస్థ ప్రతినిధులు బట్ట రవి వర్మ, డాక్టర్ నాసిక శివాజీ, పింజల శైలజ, చేతులు మీదుగా తరగతుల వారిగా 5 వ తరగతి బండారు బాల యస్వంత్ కుమార్, 4 వ తరగతి నాసిక మేఘన దేవాంగ, 3వ తరగతి మన్యం కావ్య, 2వ తరగతి బొడ్డు జాహ్నవి, 1వ తరగతి పింజల రేణు శ్రీ మొదలగు విద్యార్థులకు అకాడమిక్ ప్రతిభ అవార్డుతో పాటు , బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ రుద్రాక్షుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవేంద్ర ఫడ్నవీస్ తో భేటీ అయిన సీఎం రమేష్

**అనకాపల్లి పెన్ సత్తా ఏప్రిల్ 21:** మహారాష్ట్రలో మూడు రోజులపాటు జరుగుతున్న రైల్వే స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటనలో భాగంగా సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాలను పెంపొందించడంలో కృషి చేస్తున్నందుకుగాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి దుశ్శలువాతో సత్కరించారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాల పై వినతిపత్రం

**బాపట్ల పెన్ సత్తా:** చేనేత వ్యాపారవేత్త, గౌతమ్ హ్యాండ్లూమ్స్ అధినేత, సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేస్వరరావు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమము దిశగా దేవాంగపురి గ్రామానికి అవసరమైన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చేస్వరరావు మాట్లాడుతూ జంద్రపేట హిందూ స్మశాన వాటిక నలువైపులా ప్రహరీ గోడ నిర్మాణము, దేవాంగ పురి ప్రజల హిందూ సత్రము భవన నిర్మాణం, గ్రామ ప్రజల అంతిమ సంస్కార కార్యక్రమం కొరకు, ఇందు ఆరామ క్షేత్రం, సుబ్బారావు కాలనీనకు నీటీ సదుపాయము, వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు సంబంధించిన పూర్తి వివరాలను చీరాల మండలం లోని మున్సిపల్ కమిషనర్ వారి కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారాలు వేదిక కార్యక్రమం నందు బాపట్ల జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ జె. వెంకట మురళి కృష్ణ కి,వ స్థానిక చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య సముఖనము వినతి పత్రములు అందజేయడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు మాజీ జడ్పిటీసి గుద్దంటి చంద్ర మౌళి, సజ్జా రేణుక, దున్న చిన్న రావు, బీజేపీ క్రియ శీల సభ్యురాలు పింజల శైలజా తదితరులు ఇందులకు సంబంధించిన అధికారులు తగు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నారు.



# స్పేడెక్స్ సెకండ్ డాకింగ్ సక్సెస్ ఇస్రో



న్యూ దిల్లీ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో మరో ఘనత సాధించింది. పిఎస్ఎల్వి – సి 60/స్పాడిక్స్ మిషన్‌లో భాగంగా రెండో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ విషయాన్ని సోమవారం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఉపగ్రహాల రెండో డాకింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పిఎస్ఎల్వి –సి 60/స్పాడిక్స్ గత ఏడాది డిసెంబర్ 30న ప్రయోగించడం జరిగింది. తొలిసారిగా శాటిలైట్లను ఈ ఏడాది జనవరి 16 న ఉదయం 6:20 గంటల సమయంలో విజయవంతంగా అనుసంధానించినట్లు ఆయన తెలిపారు. ఆ తర్వాత మార్చి 13 న ఉదయం 9:20 గంటల ప్రాంతంలో వాటిని అన్‌డాకింగ్ కూడా చేసినట్లు ఎక్స్ పోస్టులో వివరించారు. రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు జితేంద్రసింగ్ ఎక్స్ ద్వారా వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 30 న స్పేడెక్స్ మిషన్‌ను ఇస్రో చేపట్టిన విషయం విదితమే. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ60 రాకెట్ ద్వారా ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) అనే రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. ఒక్కొక్కటి 220 కిలోల బరువుండే ఆ శాటిలైట్లతో పాటు 24 పేలోడ్‌లను కూడా పీఎస్ఎల్‌వీ తీసుకెళ్లింది. నింగి లోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ రాకెట్ 15 నిమిషాల తర్వాత వాటిని 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్య లోకి ప్రవేశపెట్టింది. ఆ తర్వాత జనవరి 7, 9, 11 తేదీల్లో డాకింగ్ ప్రక్రియ చేపట్టాలని ఇస్రో అనుకున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల వాయిదా పడింది. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించిన తర్వాత జనవరి 16న రెండు ఉపగ్రహాల అనుసంధానాన్ని ఇస్రో విజయవంతంగా పూర్తి చేసింది. ఆ తర్వాత మార్చి 13న వాటిని అన్‌డాకింగ్ చేసింది. ఇప్పుడు రెండోసారి డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో ప్రకటించింది.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

ముంబయి : స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటల 46 నిముషాల సమయానికి సెన్సెక్స్ 1,043 పాయింట్ల లాభంతో 79,596 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 329 పాయింట్ల లాభంలో 24,181 వద్ద ట్రేడవుతోంది. బ్యాంక్ స్టాక్స్ రాణించడం, విదేశీ పెట్టుబడులు పెరగడంతోపాటు అమెరికా, భారత్ మధ్య టారిఫ్ డీల్ కుదిరే అవకాశం ఉండటం వంటి కారణాలతో దేశీయ సూచీలు పాజిటివ్‌గా స్పందించాయి.



# హైదరాబాద్‌లో అత్యాధునిక చిన్న ఆయుధాల తయారీ కేంద్రం

**- క్యారకల్ ఐకామ్ భాగస్వామ్యంతో ఏర్పాటు**

హైదరాబాద్ పెన్ సత్తా : దేశ రక్షణ రంగంలో కీలక పాత్ర పోషించే ప్రపంచ శ్రేణి చిన్న ఆయుధాల తయారీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) గ్రూపునకు చెందిన ఐకామ్ ఏర్పాటు చేసింది. ఐకామ్ సమీకృత ఇంజనీరింగ్ విభాగం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆయుధ తయారీ కేంద్రాన్ని సోమవారం ఐకామ్ టెలీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ పాతూరు, క్యారకల్ సిఇఒ హమద్ అల్ అమెరి సంయుక్తంగా ప్రారంభించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఇక్కడ తయారయ్యే ఆయుధాలు భారత సాయుధ దళాలు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎపిఎఫ్ఎస్), సాయుధ బలగాలు, రాష్ట్ర పోలీస్ బలగాలు, ఎస్‌పిజి వంటి సంస్థల కీలక అవసరాలను తీరుస్తాయని ఆ సంస్థ పేర్కొంది. అలాగే క్యారకల్ సంస్థ ప్రపంచంలోని వివిధ దేశాలకు ఆయుధాల్ని ఎగుమతి చేసేందుకు హైదరాబాద్ లోని ఆయుధ తయారీ కేంద్రం ఉపయోగపడు తుందని తెలిపింది. యుఎఇ సంస్థ భారత దేశానికి తొలిసారి చిన్న ఆయుధాల తయారీకి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తోందని వెల్లడించింది. దేశంతో పాటు ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఆయుధాలను తయారు చేస్తున్నామని సుమంత్ పాతూరు తెలిపారు. ఇది యుఎఇ-భారతదేశ రక్షణ సహకారంలో ఒక మైలురాయిని సూచిస్తుందన్నారు.




# ఎండలో బయటకు వెళ్తున్నారా..?



తలనొప్పిని తట్టుకోలేక చాలా మంది టీ, కాఫీలను ఎక్కువగా తాగేస్తుంటారు. ఇదో మరో తలనొప్పిని కలిగిస్తుంది. పదే పదే టీ, కాఫీలు తీసుకోవటం వల్ల నిద్రపట్టక అవస్థ పడాల్సి వస్తుంది. అయితే, ఈ తలనొప్పి ఎండాకాలంలో మరింత ఎక్కువగా వేదిస్తుంటుంది. ఏ మాత్రం ఎండలోకి వెళ్లినా కూడా వెంటనే ఎంటాక్ చేస్తుంది. బాబోయ్ తలనొప్పిని భరించలేం.. కంటికి కనిపించిన శత్రవు ఈ తలనొప్పి.. చాలా మందికి తరచుగా తలనొప్పి వేధిస్తుంటుంది. విపరీతమైన నొప్పి కారణంగా చేసే పని మీద కూడా శ్రద్ధ పెట్టలేకపోతుంటారు. నొప్పి తగ్గడానికి మందులు వాడదామంటే.. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయేమోనని భయపడతుంటారు. తలనొప్పిని తట్టుకోలేక చాలా మంది టీ, కాఫీలను ఎక్కువగా తాగేస్తుంటారు. ఇదో మరో తలనొప్పిని కలిగిస్తుంది. పదే పదే టీ, కాఫీలు తీసుకోవటం వల్ల నిద్రపట్టక అవస్థ పడాల్సి వస్తుంది. అయితే, ఈ తలనొప్పి ఎండాకాలంలో మరింత ఎక్కువగా వేదిస్తుంటుంది. ఏ మాత్రం ఎండలోకి వెళ్లినా కూడా వెంటనే ఎంటాక్ చేస్తుంది. ఎండాకాలంలో తీవ్ర ఇబ్బందికి గురి చేసే తలనొప్పికి గురి కాకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు అవేంటంటే..వేసవిలో ఎండ వేళ ఇంటి నుండి ఎప్పుడు బయటికి వెళ్లినా సన్ గ్లాసులు, టోపీ లేదా గొడుగు వంటివి తప్పనిసరిగా పెట్టుకోవాలని చెబుతున్నారు. వీటిని పొరపాటున కూడా మర్చిపోవద్దని చెబుతున్నారు. అంతే కాదు మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల మధ్య అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ గురికాకుండా ఎక్కువగా నీళ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. వీటితో పాటు శక్తినిచ్చే కొన్ని జ్యూసులు కూడా డైట్లో చేర్చుకోవడం మంచిది పుచ్చకాయ, దోసకాయ నీరు అధికంగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలి.ఎండాకాలం టీవీ, లాప్ టాప్, ఫోన్లు వంటివి తక్కువగా వినియోగించాలి. బయటికి వెళ్లినప్పుడు తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోకండి. ఇది మాత్రమే కాదు సమయానికి భోజనం చేసి షుగర్ లెవెల్స్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి.


# చైనా వస్తువులు భారత్ లోకి డంపింగ్ అవుతాయా

ఇంటర్నెట్ డెస్క్ : సుంకాల పై అమెరికా, చైనా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత ప్రపంచం లోని అనేక దేశాలకు కొత్త అవకాశాలు లభించే పరిస్థితులను ఏర్పరుస్తోంది. భారత్ పైనా అమెరికా సుంకం విధించింది. కొన్ని రంగాలలో ఇది భారత్ కు మంచి అవకాశాలు కల్పించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. అమెరికా ప్రవర్తనతో చైనా ఉత్పత్తులకు భారత మార్కెట్ డంపింగ్ గ్రౌండ్ గా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అంటే సుంకాల వల్ల నెలకొన్న ఉద్రిక్తతతో అమెరికా మార్కెట్‌లో అమ్మకాలకు ఇబ్బందులు ఎదురైన ఉత్పత్తులను చైనా భారత్ కు తరలించవచ్చు. భారత్, చైనా మధ్య వాణిజ్య లోటు పెరుగుతూ పోతోంది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, సోలార్ సెల్స్, బ్యాటరీల దిగుమతుల్లో పెరుగుదల దీనికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. చైనా ఆధిపత్యం ఉన్న ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, సోలార్ సెల్స్ వంటి వాటికి డిమాండ్ పెరగడంతో ఆ దేశం నుంచి దిగుమతులు 11.5 శాతం పెరిగాయి. అదే సమయంలో చైనాకు ఎగుమతులతో పోలిస్తే ఆ దేశానికి భారత్ ఎగుమతులు 14.5 శాతం తగ్గాయి. ఇది భారత్ వాణిజ్య లోటు రికార్డు స్థాయిలో పెరగడానికి దారి తీసింది. ఈ లోటు గతంలో ఎప్పుడూ లేని విధంగా 99.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8.46 లక్షల కోట్ల) కు చేరుకుంది. ఒక్క మార్చి లోనే చైనా నుంచి భారత్ 9.7 బిలియన్ డాలర్ల ( సుమారు రూ. 80.5 వేల కోట్లు) విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. భారత్ లోకి చైనా తన సరుకులను డంప్ చేస్తే, వాణిజ్య లోటు మరింత పెరగవచ్చు. ప్రత్యామ్నాయ మార్కెట్ల కోసం చైనా వెతుకులాట?, అమెరికా విధించిన భారీ సుంకాలతో చైనా తన వస్తువులకు అమెరికా మార్కెట్ వెలుపల ఆల్టర్నేటివ్ మార్కెట్లను వెతుక్కోవచ్చు. అవసరమనుకుంటే భారత మార్కెట్‌కు తరలించవచ్చు. ఎనిమిది ప్రధాన పారిశ్రామిక ఉత్పత్తుల విభాగంలో భారత్ కు చైనా అతి పెద్ద ఎగుమతిదారు. అన్ని ప్రధాన పారిశ్రామిక ఉత్పత్తులకు చైనా సప్లయ్ చైన్ పై భారత్ ఆధారపడి ఉంది. భారత వాణిజ్య లోటు పెరగడానికి ఇదే కారణం అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ థింక్ ట్యాంక్ డైరెక్టర్ అజయ్ శ్రీవాస్తవ అన్నారు. చైనా కు భారత ఎగుమతులు పడిపోవడం మరింత ఆందోళన కలిగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గణాంకాలను భారత్ తీవ్రంగా పరిగణించాలి. ఇవి కేవలం వాణిజ్యపరమైన సమస్యలు మాత్రమే కాదు. పోటీ కి సంబంధించిన సంక్షోభం. చైనా పై మనం ఆధారపడటాన్ని పెంచుతుంది అని శ్రీవాస్తవ హెచ్చరించారు. అమెరికా మార్కెట్‌కు వెళ్లే మార్గాలు లేకపోతే, చైనా ఉత్పత్తి దారులు తమ వస్తువులను భారత్ సహా ఇతర మార్కెట్‌లకు పంపే అవకాశం ఉండటం భారత్‌కు ఆందోళన కలిగించే మొదటి అంశమని విశ్లేషకులు భావిస్తున్నారు. డంపింగ్ అంటే ఏమిటి?, ఒక ఉత్పత్తి దారుడు తన వస్తువులను మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు మార్కెట్ లోకి పంపినప్పుడు, దానిని డంపింగ్ అంటారు. చైనా ఉత్పత్తిదారులు ఈ పని చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేం. కచ్చితంగా డంపింగ్ భయం ఉంది అని అజయ్ శ్రీవాస్తవ అన్నారు. భారత మార్కెట్ లోకి డంపింగ్ జరగకుండా అడ్డుకునేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్(డీజీటీఆర్) అనే వ్యవస్థ ఉందని, డంపింగ్ జరిగితే పన్నులు విధించే అధికారం ఆ వ్యవస్థకు ఉందని ఆయన తెలిపారు. చైనా ఉత్పత్తులకు అమెరికా పెద్ద వినియోగ కేంద్రం. సుంకాల పెంపుతో సహజంగానే ఈ మార్కెట్ తలుపులు చైనాకు మూసుకుపోతాయి. అయితే దీనర్థం చైనా తన వస్తువులను భారత మార్కెట్‌కు పంపుతుందని కాదు. భారత్ లో కొనుగోలుదారులు ఉంటేనే చైనా వస్తువులను పంపుతుంది. అయితే ఇక్కడున్న పెద్ద అవకాశం ఏంటంటే కొత్త సప్లయ్ చైన్ ఏర్పడితే అమెరికాకు వెళ్లే చైనా ఉత్పత్తులకు భారత్ స్టాప్ ఓవర్‌గా మారొచ్చు అని ఆయన విశ్లేషించారు. చైనా తమ దేశంలో పాక్షికంగా తయారుచేసిన వస్తువులను భారత్, వియత్నాం, మెక్సికో వంటి దేశాల మార్కెట్లకు పంపి, అక్కడ వాటి తయారీ పూర్తి చేసి అమెరికా మార్కెట్‌కు పంపవచ్చు. భారత్‌లో ఉత్పత్తి ఖర్చు చైనా కంటే 20 శాతం ఎక్కువ. కానీ అమెరికా చైనా పై విధించిన భారీ సుంకం వల్ల భారత్ లో తయారీ ఖర్చు ఎక్కువైనా, చివరకు చైనాలో ఉత్పత్తి అయిన వాటికన్నా తక్కువ రేటే ఉంటాయి. ఈ పరిస్థితుల్లో చైనా ఉత్పత్తులకు భారత్ స్టాప్ ఓవర్‌గా మారొచ్చు అని అజయ్ శ్రీవాస్తవ విశ్లేషించారు. దీనివల్ల భారత్ పై ఎలాంటి ప్రభావం ఉంటుంది?. ఈ పరిస్థితులు భారత ఉత్పత్తిదారులకు కూడా ఒక అవకాశం కావచ్చు. అయితే ఇంకా అనేక ఆందోళనలు కూడా ఉన్నాయి. మార్కెట్ అనిశ్చితి, అమెరికా వ్యవహారశైలి వల్ల పెట్టుబడులు పెట్టే ముందు భారత ఉత్పత్తిదారులు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. చైనా కంపెనీలు భారత్‌ను రవాణా స్థావరంగా ఉపయోగిస్తే, అమెరికాకు వస్తువులను పంపడానికి భారత మార్కెట్‌ను ఉపయోగిస్తే, ఓడరేవులు, లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్లకు స్వల్పకాలిక ప్రయోజనాలు కలగవచ్చు. అయితే ఇది అమెరికాకు కోపం తెప్పించే ప్రమాదమూ ఉంది. కన్నేసి ఉంచనున్న భారత్త క్కువ ధరలకు వస్తున్న దిగుమతు లపై నిఘా ఉంచినట్టు ఇటీవల భారత్ తెలిపింది. అమెరికా సుంకాలను తప్పించు కోవడానికి చైనాకు సహాయం చేయవద్దని కంపెనీలను హెచ్చరించింది. చైనా తన వస్తువులను భారత మార్కెట్లోకి డంప్ చేయడం పై ఆందోళనలు ఉన్నాయని భారత ఎగుమతి సంస్థల సమాఖ్య డైరెక్టర్ అజయ్ సహాయ్ కూడా భావిస్తున్నారు. అమెరికా మార్కెట్‌ను చైనా లాస్ అయినప్పుడు, సహజంగా ఇతర మార్కెట్ల కోసం అన్వేషిస్తుంది. అలాంటి పరిస్థితిలో చైనా వస్తువులను తక్కువ ధరలకు డంప్ చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేం అని అజయ్ సహాయ్ అంటున్నారు. అయితే, భారత ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, అవసరమైతే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని కూడా సహాయ్ అభిప్రాయపడ్డారు. భారత వ్యాపారవేత్తల ప్రయోజనాలను కాపాడటానికి అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగిస్తుందని ఆశిస్తున్నాం అని అజయ్ సహాయ్ చెప్పారు. తయారీ కేంద్రంగా మారాలని భారత్ కోరుకుంటోందని, చౌకయిన చైనా ఉత్పత్తులు, వస్తువుల పై ఆధారపడటం, భారత్ లక్ష్యానికి ఆటంకం కలిగించవచ్చని ఆయనన్నారు. కావాలని చౌకగా తయారుచేసే ఉత్పత్తులతో భారత కంపెనీలు పోటీ పడలేవు అని అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.



# మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు

ముంబై : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది. ముగియనున్న యాంకర్ ఇన్వెస్టర్ల లాకిన్ పీరియడ్. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది. ఇటీవల పబ్లిక్ ఇష్యూకి వచ్చిన 22 కంపెనీల ఐపీఓల్లో ఫర్మ్ అలాట్ మెంట్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు వచ్చే నెల రోజుల్లో తమ వద్ద ఉన్న దాదాపు రూ.2.36 లక్షల కోట్ల విలువైన షేర్లను మార్కెట్లో కుమ్మరించే ప్రమాదం కనిపిస్తోంది. లాకిన్ పీరియడ్ కారణంగానే, సెబీ నిబంధనల ప్రకారం ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్ పద్ధతిలో షేర్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు కనీసం మూడు నెలల వరకు ఆయా కంపెనీల షేర్లను అమ్మకూడదు. ఆ తర్వాత ఇష్టమైతే అమ్మి సొమ్ము చేసుకోవచ్చు. అయితే మంచి కంపెనీల ఐపీఓల్లో కొంతమంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న షేర్లలో కొద్ది మొత్తాన్ని అయినా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకుంటారు. ఈ కారణంగానే వచ్చే నెల రోజుల్లో అనేక మంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న ఐపీఓ షేర్లలో పెద్ద మొత్తాన్ని సెకండరీ మార్కెట్లో కుమ్మరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల లాక్ పీరియడ్ ముగిసే షేర్లలో హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎం ఐఎల్) కూడా ఉంది. ఈ కంపెనీ గత ఏడాది అక్టోబరులో రూ.27,870 కోట్ల అతిపెద్ద భారీ ఐపీఓ జారీ చేసి రికార్డు సృష్టించింది. ఈ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లకు జారీ చేసిన షేర్లలో 50.78 కోట్ల షేర్లకు వచ్చే నెల లాకిన్ పీరియడ్ ముగియబోతోంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ ఎంత లేదన్నా రూ.81,821.65 కోట్ల వరకు ఉంటుంది. హ్యుండయ్ మోటార్‌తో పాటు డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్, స్విగ్గీ, వారీ ఇంజినీర్స్, డెంటా వాటర్ అండ్ ఇన్‌ఫ్రా, అజాక్స్ ఇంజనీరింగ్, డిఫ్యూజన్ ఇంజనీర్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గోదావరి బయోరిఫైనరీస్ వంటి కంపెనీల షేర్లు కూడా ఉన్నాయి. దీంతో ఈ కంపెనీల షేర్లు సెకండరీ మార్కెట్లో తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే ప్రమాదం కనిపిస్తోంది.



# ప్రియదర్శి షాకింగ్ కామెంట్స్..



కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటూ హీరోగా ఒకొక్క మెట్టు పైకి ఎక్కుతున్నాడు నటుడు ప్రియాదర్శి.. కమెడియన్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పెళ్లి చూపులు సినిమాలో తన కామెడీ టైమింగ్ తో ఒక్కసారిగా పాపులర్ అయ్యేడు ప్రియదర్శి. ఆతర్వాత ఎన్నో సినిమాల్లో కమెడియన్ గా చేశాడు. ఆతర్వాత హీరోగా మారి పలు సినిమా చేసి మెప్పించాడు. ఇక ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన సినిమాల్లో బలగం సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బలగం సినిమాతో ప్రియదర్శి క్రేజ్ మారిపోయింది. తన నటనతో బలగం సినిమాకు వన్ ఆఫ్ ది హైలెట్ గా నిలిచాడు దర్శి. ఈ సినిమా తర్వాత ఇప్పుడు వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నాడు. ఇటీవల కోర్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.నాని నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. థియేటర్స్ లో కోర్ట్ సినిమాకు మంచి రెస్పాన్స్ అందుకుంది. అలాగే ఇప్పుడు ఓటీటీలోనూ అదరగొడుతుంది ఈ మూవీ.. ఇక ఇప్పుడు సారంగపాణి జాతకం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు దర్శి. ఇదిలా ఉంటే తాజాగా దర్శి చేసిన కామెంట్స్ ఇండస్ట్రీలో హీట్ పుట్టిస్తున్నాయి. తన కెరీర్ లో చెత్త సినిమా అంటూ దర్శి కామెంట్స్ చేశాడు. ప్రియదర్శి నటించిన సినిమాల్లో మిఠాయి సినిమా ఒకటి.. ఈ సినిమా చేసి తాను తప్పు చేశా అని అన్నారు. ఆ సినిమా తన కెరీర్ లో ఓ చెత్త సినిమా అని.. ఆ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. డైరెక్టర్ కూడా అంత ఆసక్తిగా ఆ సినిమా చేయలేదు.

# తమ్ముడు విడుదల- తెలివైన అడుగు

చాలా ఆశలు పెట్టుకుని చేసిన రాబిన్ హుడ్ తీవ్రంగా నిరాశ పరచడంతో నితిన్ అభిమానులు తమ్ముడు కోసం ఎదురు చూస్తున్నారు. వకీల్ సాబ్ తర్వాత అదే దిల్ రాజు బ్యానర్లో దర్శకుడు వేణు శ్రీరామ్ చేస్తున్న సినిమా కావడంతో అంచనాలు బానే ఉన్నాయి. ప్రస్తుతం చివరి దశ పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న తమ్ముడుని జూలై 4 విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్టుగా లేటెస్ట్ అప్డేట్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ ఇంకొద్ది గంటల్లో లేదా రోజుల్లో ఆ లాంఛనం జరిగిపోవచ్చు. ముందు మే లేదా జూన్ అనుకున్నారు కానీ కాంపిటీషన్ దృష్ట్యా ఇప్పుడు జూలై లాక్ చేసుకుని తెలివైన అడుగు వేశారు.ఎందుకంటే నితిన్ కు వరసగా డిజాస్టర్స్ పడ్డాయి. ఒక ఫ్లాప్ తర్వాత మరీ తక్కువ గ్యాప్ లో ఇంకో సినిమా వస్తే దాని ప్రభావం బిజినెస్ తో పాటు ఓపెనింగ్స్ మీద పడుతుంది. ఇలా జరగకుండా ఉండాలంటే పబ్లిసిటీ పరంగా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వైరల్ ప్రమోషన్లు ప్లాన్ చేసుకోవాలి. ఇవి హడావిడిగా జరిగేవి కాదు. రాబిన్ హుడ్ కు కొంత మేర చేశారు కానీ పనవ్వలేదు. ఈసారి రిపీట్ అనిపించకుండా కొత్త తరహా స్ట్రాటజీలు అవసరం. అందుకే ఏప్రిల్ మినహాయించి ఇంకో రెండు నెలలు సమయం ఉంటుంది కాబట్టి టెన్షన్ లేకుండా అన్నీ చూసుకోవచ్చు. అందుకే జూలై 4 మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. అక్కా తమ్ముడు సెంటిమెంట్ మీద కమర్షియల్ కథ రాసుకున్న వేణు శ్రీరామ్ ఈ తమ్ముడుని పెద్ద బడ్జెట్ తోనే తెరకెక్కించారు. ఒక్క ఫైట్ కే రెండు కోట్లకు పైగా ఖర్చు పెట్టడం నితిన్ కు గతంలోనే జరగలేదు. ఇలాంటి యాక్షన్ ఎపిసోడ్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు.



# కోల్‌కతా పై గుజరాత్ ఘన విజయం

**కోల్‌కతా :** వరుస విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ జట్టు తాజాగా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 39 పరుగుల తేడాతో విజయం సాధించింది.వరుస విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ జట్టు తాజాగా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతా లోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జీటీ భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (90)తో పాటు సూపర్ ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్ (52) కూడా హాఫ్ సెంచరీ సాధించడంతో గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు చేసింది. అనంతరం బౌలర్లు చెలరేగి కోల్‌కతా బ్యాటర్లను కట్టడి చేశారు. టాస్ గెలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ తొలి వికెట్‌కు 114 పరుగులు జోడించారు. రస్సెల్ బౌలింగ్‌లో సాయి సుదర్శన్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన జాస్ బట్లర్ (41) కూడా కీలక రన్స్ చేశాడు. కోల్‌కతా ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేయడం కూడా గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లకు కలిసి వచ్చింది. సెంచరీ కి చేరువ లోకి వచ్చిన తర్వాత గిల్ అవుటయ్యాడు. గిల్ అవుట్ అయిన తర్వాత పరుగుల వేగం నెమ్మదించింది. దీంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసింది. కోల్‌కతా ముందు 199 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది.199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతాకు ఆరంభం లోనే షాక్ తగిలింది. తొలి ఓవర్లోనే గుర్బాజ్ (1) అవుటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికి మరో ఓపెనర్ నరైన్ (17) కూడా పెవిలియన్ చేరాడు. కెప్టెన్ రహానే (50) హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అయితే మిగతా బ్యాటర్లు వేగంగా పరుగులు చేయలేకపోయారు. దీంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోయింది. కోల్‌కతా ఓటమి ఖారారైంది. చివరకు 20 ఓవర్లలో కోల్‌కతా 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేసింది. 39 పరుగుల తేడాతో ఓడిపోయింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ రెండేసి వికెట్లు తీశారు.



# ‘కింగ్ డమ్’ మాట మీద ఉంటేనే..

విజయ్ దేవరకొండ కెరీర్ లో అత్యంత ఖరీదైన ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న కింగ్ డమ్ విడుదల మే 30 అని గతంలోనే ప్రకటించారు. ఇంకో నలభై రోజులు మాత్రమే ఉండటంతో ఖచ్చితంగా ఆ డేట్ ని అందుకోలేదేమోననే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో మొదలయ్యాయి. కొందరు ఒక అడుగు ముందుకేసి వాయిదా పక్కా అని ప్రచారం మొదలుపెట్టారు. కానీ సితార ఎంటర్ టైన్మెంట్స్ మాత్రం డెడ్ లైన్ మీటయ్యేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నట్టు సమాచారం. ప్రస్తుతానికి డబ్బింగ్ పనులు వేగవంతం చేశారు. ఇటీవలే హీరో పార్ట్ మొదలై దాని తాలూకు ఫోటోలు సోషల్ మీడియాలో విడుదల చేశారు.అసలు సమస్య అనిరుధ్ రవిచందర్ తో ఉంది. తనేమో బిజీగా ఉన్నాడు. రీ రికార్డింగ్ కి తగినంత సమయం ఇస్తేనే బెస్ట్ రాబట్టుకోవచ్చు. హడావిడి చేసి ఒత్తిడి తెస్తే అవుట్ ఫుట్ తేడా కొడుతుంది. కమల్ హాసన్ ఇండియన్ 2, అజిత్ పట్టుదల దానికి ఉదాహరణ. అయితే అనిరుధ్ కు కింగ్ డమ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో నాని జెర్సీ నుంచే మంచి బాండింగ్ ఉంది. పైగా తెలుగులో సితార సంస్థకు అతనిచ్చే ప్రాధాన్యం ఎక్కువ. ఇది దృష్టిలో పెట్టుకుంటే కనక బీజీఎమ్ కోసం క్వాలిటీ టైం ఇచ్చే అవకాశాలు లేకపోలేదు. కింగ్ డమ్ కోసమే గౌతమ్ తిన్ననూరి తన మరో సినిమా మేజిక్ పోస్ట్ ప్రొడక్షన్ ఆపేశాడు. సో కింగ్ డమ్ మాట మీద ఉంటేనే మంచిది. ఎందుకంటే జూన్ లో కుబేర, కన్నప్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు క్యూ కట్టి ఉన్నాయి. ఒకవేళ హరిహర వీరమల్లు కనక మేలో రాకపోతే అది కూడా జూన్ కు వెళ్తుంది. అప్పుడు ఓపెనింగ్స్ పరంగా కింగ్ డమ్ కు ఇబ్బందులు తలెత్తే అవకాశాలను కొట్టిపారేయలేం. పైగా అన్ని భాషల్లో విడుదల కాబట్టి సోలో డేట్ కోసం చాలా కసరత్తు చేసి మే 30 లాక్ చేసుకున్నారు. వదులుకుంటే చిక్కులు తప్పవు. ఇవన్నీ ఒక ఎత్తయితే ప్రమోషన్ల కోసం ఓ రెండు వారాలు కేటాయించుకోవాలి. సో కింగ్ డమ్ టీమ్ కాళ్లకు చక్రాలు కాదు రాకెట్లు తగిలించుకుని మరీ పరుగులు పెట్టాల్సి ఉంటుంది.



# షూటింగ్ లో రుద్రాంక్ష్-ఆర్య బోర్సె జోడికి రజతం

**పెరు :** ఐఎస్ఎస్ఎఫ్ షుటింగ్ వరల్డ్ కప్‌లో భారత్ ఖాతాలో మరో పతకం చేరింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రుద్రాంక్ష్ పాటిల్-ఆర్య బోర్సె జోడీ రజత పతకం సాధించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో భారత జంట 632.5 స్కోరుతో రెండో స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఫైనల్‌లో రుద్రాంక్ష్, ఆర్య బోర్సె 11-17 తేడాతో నార్వేకు చెందిన జోన్ హెర్మన్ హెగ్-జీనెట్ హెగ్ డ్యూస్టాడ్ ద్వయం చేతిలో ఓటమి పాలైంది. ఈ టోర్నీ భారత్ ఖాతాలో ఇది 6వ మెడల్.



# బీసీసీఐ ఎం గ్రేడ్‌లో రోహిత్, కోహ్లి

**- తెలుగు కుర్రాళ్లు నితీష్, అభిషేక్‌కు గ్రేడ్-సిలో చోటు**

**- 34 మంది ఆటగాళ్లతో బిసిసిఐ కాంట్రాక్టు**

**ముంబయి:** టీమిండియా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టు జాబితాను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) సోమవారం వెల్లడించింది. 2024-25 ఏడాదికి బిసిసిఐ ప్రకటించిన కాంట్రాక్ట్ జాబితాలో మొత్తం 34 మంది ఆటగాళ్లకు చోటు దక్కింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి, బుమ్రా, జడేజాకు టాప్ గ్రేడ్‌లో చోటు లభించింది. ఎం గ్రేడ్‌లో నలుగురు, గ్రేడ్-ఎలో ఐదుగురు, గ్రేడ్-బిలో ఐదుగురు ఆటగాళ్లకు చోటు దక్కింది. కేటగిరి-సిలో అత్యధికంగా 19మంది క్రికెటర్లు ఉన్నారు. గత ఏడాది బిసిసిఐ కాంట్రాక్ట్ జాబితాలో చోటు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ కూడా ఈ ఏడాది కాంట్రాక్టు జాబితాలో చోటు దక్కింది. దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉన్న కారణంగా శ్రేయస్ అయ్యర్‌కు గ్రూప్-బిలో, అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి రంజీట్రోఫీ టోర్నీకి దూరంగా ఉన్న కారణంగా ఇషాన్ కిషన్‌కు గ్రూప్-సిలో చోటు లభించింది. గత ఏడాది గ్రూపు-ఎలో ఉన్న రిషబ్ పంత్, అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల గుడ్‌బై చెప్పిన రవిచంద్రన్ అశ్విన్‌లకు బిసిసిఐ ఈసారి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించలేదు. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలకు గ్రేడ్-సిలో చోటు దక్కింది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మ జులై 2024లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి 17 టి20 లు ఆడాడు. ఇక నితీశ్ రెడ్డి 2024 అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి ఐదు టెస్టుల్లో 298పరుగులు, నాలుగు టి20ల్లో 80పరుగులు చేశాడు. స్పిన్ సంచలనం వరణ్ చక్రవర్తి 18 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 4 వన్డేలు, 12 టి 20లు ఆడాడు. హర్షిత్ రాణా 2024 నవంబర్‌లో అరంగేట్రం చేసి రెండు టెస్టులు, 5వన్డేలు, 2టి20లు ఆడాడు. ఇక ఆకాశ్ దీప్ జులై 2024లో అరంగేట్రం చేసి 7టెస్టుల్లో 15వికెట్లు పడగొట్టాడు. బిసిసిఐ ఆటగాడికి కాంట్రాక్ట్ జాబితాలో చోటు కల్పించాలంటే ఏడాదిలో 3టెస్టులు, 8వన్డేలు, 10 టి20లో తప్పనిసరిగా ఆడాల్సి ఉంది. అక్టోబర్ 1, 2024 నుంచి సెప్టెంబర్ 30, 2025వరకు బిసిసిఐ నిబంధనల ప్రకారం వీరంతా క్రికెట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.



“PEN SATTA” Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL/2023/87729, E-mail:anilchintamaneni@gmail.com